మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
30-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 210
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : చతుర్దశి ఉ.10.58 వరకు, నక్షత్రం: ధనిష్ట, సా:08.46 వరకు, వర్జ్యం: తె.03.04-04.28 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.52-12.41 వరకు, రాహుకాలం: మ.12.16-01.49 వరకు

12 ఏళ్ల ఆయుర్దాయం ఖతం..

ఢిల్లీ వాసులకు పొంచి ఉన్న ప్రమాదం..

కాలుష్య నగరంగా ఢిల్లీ నమోదు

వివరాలు.. 2లో

చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్ళు

చంద్రుని దక్షిణ ధ్రువంపై సల్ఫర్ ఉనికి

కీలక ఆనవాళ్ళు గుర్తించిన ప్రజ్ఞాన్ రోవర్

జాబిల్లిపై విజయవంతంగా పయనిస్తోన్న ప్రజ్ఞాన్ రోవర్

ప్రజ్ఞాన్ కదలికలపై ఇస్రో సంచలన ప్రకటన

2

అది వారికున్న అలవాటే..

వారు అనుకుంటే అయిపోతుందా?

అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమే..

ఆర్టికల్-370 రద్దు అతి పెద్ద విజయం

చైనా కొత్త మ్యాప్‌పై మంత్రి జయశంకర్ కీలక వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా..?

జమ్మూ కశ్మీర్‌పై అతి త్వరంలో కేంద్రం కీలక నిర్ణయం

కేంద్ర ప్రకటనతో రాష్ట్రంగా మారిపోనున్న జమ్మూకశ్మీర్

రెండు రోజుల్లో ప్రకటన చేయనున్న కేంద్ర ప్రభుత్వం

జమ్మూ కశ్మీర్‌కు 'యూటీ' హోదా శాశ్వతం కాదు: కేంద్రం

2

మంచిమాట

మనిషిలోని ఉత్సాహం పగటి వెలుతురును ప్రసరింపజేస్తుంది. అంతేకాక మనస్సును నిరంతం పవిత్రతతో నింపుతుంది.

శుభోదయం

గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గింపు

దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

వంట గ్యాస్ ధరలు తగ్గించిన కేంద్ర ప్రభుత్వం

మహిళలకు రాఖీ గిఫ్ట్‌గా తగ్గించిన గ్యాస్ ధర

కేంద్ర కేబినెట్ భేటీలో నిర్ణయం

ఉజ్వల్ స్కీమ్ కింద కనెక్షన్లకు 400 రాయితీ

7.5 మిలియన్ కొత్త గ్యాస్ కనెక్షన్లకు ఆమోదం

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29, (మనం న్యూస్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల తాయిలాలకు దిగింది. పలు రాష్ట్రాల్లో ఎన్నికలు, వచ్చేయేడు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వంటగ్యాస్ ధరను భారీగా తగ్గించింది. గతంలో ఎప్పుడూ పెంచుతూ పోతయిన గ్యాస్ ధరలు ఇప్పుడు దిగొచ్చాయి. రక్షాబంధన్ సందర్భంగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు కేంద్ర ..మిగతా 2లో

ఇది ఎన్నికల లాలీపాప్

బీజేపీకి ఓట్లు తగ్గుతాయి.. అందుకే ఎన్నికల కానుకల పంపిణీ మొదలైంది

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే

2

ఇది భారతదేశం యొక్క శక్తి! :దీదీ

డ్రాగన్ దౌర్జన్యం

చైనా మరోమారు దుందుడుకు చర్య

భారత్ భూభాగాలతో దేశ పటం విడుదల

సర్జికల్ స్ట్రైక్ చేసే దమ్ము మోదీకి ఉందా?

కేంద్రం మౌనంపై మండిపడ్డ రాహుల్, సంజయ్ రౌత్

రాహుల్ చెప్పింది నిజమే! : సంజయ్ రౌత్

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : చైనా మరోమారు తన దుందుడుకుతనాన్ని ప్రదర్శించింది. భారత్‌లోని భాగాలను తమ పటంలో చూపి తెంపరితనం ప్రదర్శించింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగాలు చూపుతూ డ్రాగన్ దేశం చైనా అధికారిక మ్యాప్‌ను విడుదల చేసింది. ఇందులో అరుణాచల్ ప్రదేశ్ దక్షిణ టిబెట్‌లో భాగమని పేర్కొంది. ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని సైతం చైనా తన మ్యాప్‌లో చేర్చింది. ఆక్సాయ్ చిన్‌ను చైనా 1962లో ఆక్రమించింది. వీటితో పాటు తైవాన్, దక్షిణ చైనా సముద్రం కూడా ఈ మ్యాప్‌లో చైనా సరిహద్దులో భాగంగా చూపించింది. ఈ ..మిగతా 2లో

అభ్యర్థుల ప్రకటన త్వరలోనే చేస్తాం

ఒంటరిగానే పోటీ చేస్తాం..

ఎవరితోనీ పొత్తులు ఉండవు

119 స్థానాల్లో పోటీచేస్తాం

రాఖీ కానుకగా సిలెండర్‌పై రూ.200 తగ్గింపు సంతోషకరం

తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. దీంతో రోజు రోజు రాష్ట్రంలో రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని పార్టీల వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ 119 స్థానాలకు గానూ 115 స్థానాల్లో బరిలో దిగే అభ్యర్థుల లిస్ట్‌ను ప్రకటించింది. అయితే.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సైతం తెలంగాణలో అభ్యర్థుల లిస్ట్‌ను రెడీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజాసింగ్ విషయంలో కేంద్ర పార్టీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒంటరిగానే పోటీ చేస్తామని.. ఎవరితోనీ పొత్తులు ఉండవని ఆయన క్లారిటీ ఇచ్చారు. 119 స్థానాల్లో పోటీచేస్తామని, ఎలక్షన్ కమిటీ వేస్తాం, మీటింగ్ తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. అభ్యర్థుల ప్రకటన త్వరలోనే చేస్తామని ఆయన తెలిపారు. రాఖీ కానుకగా సిలెండర్‌పై 200 తగ్గింపు సంతోషకరమని ఆయన వ్యాఖ్యానించారు. విమోచన దినోత్సవం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడుతామని, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రజలను కలుస్తామని ఆయన వెల్లడించారు. మాది క్యాడర్ బేస్డ్ పార్టీ అని, బీఆర్ఎస్ కుటుంబ ..మిగతా 2లో

తెలంగాణలో టీడీపీ ఒంటరి పోరు

అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవు

ఇప్పటికే ఆలస్యం అయింది

పార్టీ బలంగా ఉన్న చోట నేతలందరూ విస్తృతంగా పర్యటించాలి

టీడీపీ అధినేత చంద్రబాబు

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై టీడీపీ దృష్టిసారించింది. అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఓ కమిటీని నియమించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాజాగా తెలంగాణలో పోటీ చేసే స్థానాల సంఖ్యపై స్పష్టత ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీడీపీ అధినేత మాట్లాడుతూ.. తెలంగాణలో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ అంశంపై చంద్రబాబు స్పందించారు. ఢిల్లీలో చంద్రబాబు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పొత్తుల అంశంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణలో టీడీపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆలస్యం అయిందని పార్టీ బలంగా ఉన్న చోట నేతలందరూ విస్తృతంగా పర్యటించాలని సూచించారు. ఇప్పటికే పోటీపై కమిటీ వేశామని చెప్పారు. తెలంగాణలో బీజేపీతో పొత్తు ఉంటుందా అన్న ప్రశ్నకు సమయం మించిపోయిందని చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో సమయాను కూలంగా నిర్ణయం తీసుకుంటామని.. ..మిగతా 2లో

ఇది కానుక కాదు..

ప్రజలను దగా చేయడమే..

కేంద్రం గిమ్మిక్కులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎల్పీజీ గ్యాస్‌పై భారీ తగ్గింపు అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరతీసింది. 2014లో అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా సిలిండర్ ధర పెంచుకుంటూ వెళ్లిన మోదీ సర్కార్.. ఉన్నపళంగా రూ.200 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పైగా ఇది మహిళా సోదరీమణులకు రాఖీ కానుక అంటూ చెప్పుకొచ్చింది. దీనిపై సామాన్యులు, రాజకీయ నాయకులు మండిపడుతున్నారు. 2014లో రూ.400గా ఉన్న వంట గ్యాస్ ధరను రూ.1200కు పెంచి.. ఇప్పుడు అందులో నుంచి రూ.200 తగ్గించి ..మిగతా 2లో

కాంగ్..రేస్

ఆశావహుల పూర్తి వివరాలేవీ లేకుండా టికెట్లపై ఎలా నిర్ణయం తీసుకోవాలన్న సీనియర్లు



హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వడపోతపై మంగళవారం జరిగిన ప్రదేశ్ ఎన్నికల కమిటీ (పీఈసీ) సమావేశం వాడీవేడిగా జరిగింది. సీనియర్ నేతలు కొందరు పలు అంశాలపై సందేహాల పేరిట ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీసీసీ ఇచ్చిన ఆశావహుల జాబితాలో పేర్లు తప్ప ఎలాంటి సమాచారం లేకపోవడంపై జానారెడ్డి, జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్యలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలేవీ లేకుండా కేవలం జాబితా ..మిగతా 2లో

అన్ని వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచన

పొత్తుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలన్న సభ్యులు

గతంలో మాదిరి ఓట్లు బదిలీ కావడం లేదనే చర్చ

అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ ప్రక్రియ సెప్టెంబర్ 2కు వాయిదా

4 నుంచి 6వ తేదీ వరకు స్క్రీనింగ్ కమిటీ పర్యటన

సీడబ్ల్యూసీ తొలి భేటీ హైదరాబాద్‌లో నిర్వహించాలని తీర్మానం

అభ్యర్థుల వడపోతపై వాడీవేడిగా ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం

డబ్బు సంచులతో దిగుతున్నారు

మిడతల దండులా పడుతున్నారు

ప్రశ్నించే గొంతును చట్టసభలోకి రాకుండా యత్నం

ములుగు ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు

ములుగు, ఆగస్టు 29 (మనం న్యూస్): నన్ను ఓడిస్తామని డబ్బు సంచులతో దిగుతున్నారని అంటూ ములుగ ఎమ్మెల్యే సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాసేవకు డబ్బు సంచులకు మధ్య యుద్ధం మొదలైందన్నారు. తాను ఎక్కడా ..మిగతా 2లో

డ్రాగన్ దౌర్జన్యం

(మొదటిపేజీ తరువాయి)

మ్యాప్‌ను ఆ దేశ సహజ వనరుల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ పబ్లిసిటీ డే, నేషనల్ మ్యాపింగ్ అవేర్‌నెస్ పబ్లిసిటీ వీక్ సందర్భంగా ఈ మ్యాప్ విడుదల చేసింది డ్రాగన్ దేశం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గతంలో భారత్‌లోని ఒక్క అంగుళం భూమిని సైతం చైనా ఆక్రమించలే దన్న కేంద్రం వాదన ఏమాత్రం సరికాదన్నారు. భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని రాహుల్ పేర్కొన్నారు. చైనా మన భూమిని ఆక్రమిస్తుంటే స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారని, చైనా సైనికులు తమ పచ్చిక బయళ్లను లాక్కున్నారని, అయితే.. అంగుళం భూమిని సైతం తీసుకోలేదని ప్రధాని చెబుతున్నారని, ఇది నిజం కాదంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై శివసనే (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కేంద్రంపై మండిపడ్డారు. లడఖ్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు సరైనవేనని, కేంద్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసి చూపాలని సంజయ్ రౌత్ సవాల్ విసిరారు. లడఖ్‌లోని పాంగాంగ్ వ్యాలీలోకి చైనా ప్రవేశించిందని, అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు చైనా ప్రయత్నిస్తుందన్న రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనన్నారు. ఇటీవల బ్రిక్స్ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలిశారని, ఆ తర్వాత ఆ దేశం మ్యాప్‌ను విడుదల చేసిందని ఆరోపించారు. ఈ నెల 28న చైనా కొత్త మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

రాహుల్ చెప్పింది నిజమే! : సంజయ్ రౌత్

'చైనాపై దమ్ము, ధైర్యం ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రైక్ చేయండి. ప్రధాని మోదీ ఈ విషయంపై దృష్టి సారించాలి. ఇటీవలే మోదీ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. అక్కడ చైనా అధికారులను ఆలింగనం కూడా చేసుకున్నారు. ఈ దృశ్యాలు మా మనసులను గాయపరిచాయి. ఇది జరిగిన కొద్ది రోజులకే చైనా ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. భారత్లోకి చైనా ప్రవేశించిందటూ రాహుల్ గాంధీ ముందే చెప్పారు. లద్దాఖ్లోని పాంగాంగ్ సరస్సు వద్ద మన భూభాగాన్ని చైనా కాజేసిందని రాహుల్ చెప్పింది నిజమే' నని వ్యాఖ్యానించారు.

అది వారికున్న అలవాటే..

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : భారత భూభాగాలను తమ అధికారిక మ్యాప్‌లో కలుపుకుని చైనా విడుదల చేసిన మ్యాప్‌పై రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ స్పందిస్తూ అది వారికున్న పాత ఆలవాటేనని అన్నారు. చైనా మంగళవారం విడుదల చేసిన 2023కు సంబంధించిన అధికారిక మ్యాప్‌లో కొన్ని పరాయి దేశాలకు సంబంధించిన భూభాగాలను కలిపేసుకుంది. ఈ మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్, అక్సాయి చిన్ వంటి భూభాగాలతో పాటు తైవాన్, దక్షిణా చైనా సముద్రాన్ని కూడా తమ దేశంలో కలుపుకుంది. ఇదే విషయంపై భారత విదేశాంగ శాఖామంత్రి జయశంకర్‌ను ప్రశ్నించగా అయన మాట్లాడుతూ.. దీనివలన చైనాకు ఒరిగే ప్రయోజనమేమీ లేదని చెబుతూనే అరుణాచల్ ప్రదేశ్ ఇప్పటికీ ఎప్పటికీ భారత భూభాగమేనని అన్నారు. తమవి కాని ప్రాంతాలు తమవని చెప్పుకోవడం సరైన పద్ధతి కాదు. మా ప్రభుత్వం అరుణాచల్ ప్రదేశ్‌పై పూర్తి స్పష్టతతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టికల్-370 రద్దు మా ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమన్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తొలగించడం వెనుక చాలా కారణాలున్నాయి.. దాని వలన ఆ ప్రాంతానికి కలిగిన ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని దీనిని కూడా రాజకీయం చేసే ప్రయత్నం చేశారన్నారు. ఈ ఐదేళ్ళలో మేము ఏమి సాధించామంటే కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులను కూడా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని చెబుతానని అన్నారు.

చంద్రుడిపై 'సల్ఫర్'..

బెంగుళూరు, ఆగస్టు 29 : శివ శక్తి పాయింట్ వద్దనున్న ల్యాండర్ నుండి జాబిల్లి నేలపైకి జారుకున్న రోవర్ మరుక్షణం నుంచే కర్తవ్య నిర్వహణలో నిమగ్నమైంది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రునిపై జీవానికి అత్యంత ముఖ్యమైనదిగా భావించే ఈ మూలకాన్ని కనుగొంది. ప్రజ్ఞాన్ రోవర్ ద్వారా చంద్రుడిపై ఆక్సిజన్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మంగళవారం తెలిపింది. ప్రజ్ఞాన్ రోవర్‌లో అమర్చిన 'లేజర్-ఇండస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్' పరికరం ద్వారా ఆక్సిజన్ కనుగొనబడింది. చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గర సల్ఫర్ ఉనికిని కూడా రోవర్ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఇస్రో సంచలన ప్రకటన చేసింది. చంద్రునిపై ల్యాండ్ అయిన చంద్రయాన్ 3 రోవర్ కీలక విషయాలను రాబడుతూ సమాచారం మొత్తం ఇస్రోకు పంపుతోంది. కీలక సమాచారం పంపిన ప్రజ్ఞాన్ రోవర్.. చంద్రుడిపై ఆక్సిజన్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించిందని ఇస్రో తెలిపింది. అలాగే చంద్రుడిపై పలు ఖనిజాలు, మాంగనీస్, అల్యూమినియం, సల్ఫర్, సిలికాన్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించగా, హైడ్రోజన్ ఆనవాళ్ల కోసం గుర్తించే పనిలో రోవర్ ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇస్రో విడుదల చేసిన ఒక ప్రకటనలో, చంద్రయాన్ -3 ప్రజ్ఞాన్ రోవర్‌లో అమర్చిన ఎల్ఐబిఎస్ పరికరం ద్వారా మొదటిసారిగా దక్షిణ ధవం వద్ద చంద్రుని ఉపరితలం నిర్మాణాన్ని పరిశోధించామని చెప్పారు. ఈ సమయంలో దక్షిణ ధవం వద్ద సల్ఫర్ ఉనికిని కూడా నిర్ధారించారు. రోవర్ స్పెక్ట్రోస్కోప్ అల్యూమినియం, కాల్షియం, ఇనుము, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, ఆక్సిజన్‌లను ఊహించినట్లుగా గుర్తించిందని ఇస్రో తెలిపింది. ప్రస్తుతం హైడ్రోజన్ కోసం అన్వేషణ జరుగుతోందని ఇస్రో తెలిపింది.

12 ఏళ్ల ఆయుర్దాయం ఖతం..

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : ప్రపంచంలోనే అత్యంత అధిక కాలుష్యం ఉన్న నగరంగా ఢిల్లీ నమోదు అయ్యింది. ఇక ఆ నగరంలో నివసిస్తున్న ప్రజల ఆయుష్షు 12 ఏళ్లు తగ్గిపోనున్నట్లు స్టడీ పేర్కొన్నది. చికాగోలోని ఎనర్జీ పాలసీ ఇన్స్టిట్యూట్ ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్‌పై డేటాను రిలీజ్ చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సగటు ఆరోగ్య స్థాయి కన్నా ఎక్కువ స్థాయిలో కాలుష్యం ఉన్నట్లు తెలిపారు. దేశంలో 67 శాతం మంది తీవ్ర కాలుష్య పరిస్థితుల్లోనే రోజులు గడుపుతున్నట్లు తెలిపారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతంలో పార్టికులేట్ పొల్యూషన్ డబ్ల్యూహెచ్‌వో సూచించిన స్థాయి కన్నా ఏడు రెట్లు ఎక్కువగా ఉంది. ఒకవేళ కాలుష్య తీవ్రత ఇదే స్థాయిలో కొనసాగితే అప్పుడు జీవితకాలం 3.1 సంవత్సరాలు తగ్గనున్నదని రిపోర్టు తెలిపింది. ఢిల్లీ ప్రాంతంలో మిగితా దేశంతో పోలిస్తే సాంద్రత మూడు రెట్లు ఎక్కువగా ఉందని రిపోర్టులో తెలిపారు. వాహనాలు, నిర్మాణాలు, వ్యవసాయం వల్ల కూడా కాలుష్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. కాలుష్య వాయువులను పీల్చడం వల్ల బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండోనేషియా దేశాల ప్రజలు ఆరేళ్ల వరకు తమ జీవితకాలాన్ని కోల్పోనున్నట్లు అంచనా వేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్లపై రూ.200 తగ్గింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించింది. ఒక్కో సిలిండర్‌పై రూ.200 వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పరిధిలోని వారికి రూ.400 వరకు లబ్ది చేకూరుతుందని తెలిపింది. ఇతరులకు రూ.200 వరకు ఆదా అవ్వనుంది. ప్రస్తుత తగ్గింపుతో కేంద్ర ప్రభుత్వానికి 2022-23లో రూ.6100 కోట్లు, 2023-24లో రూ.7,680 కోట్ల భారం పడుతుందని అంచనా. అంతే కాకుండా ఉజ్వల పథకం కింద 7.5 మిలియన్ కొత్త గ్యాస్ కనెక్షన్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాఖీ పండుగ, ఓనమ్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. ఉజ్వల యోజన కింద రూ.200 అదనపు సిబ్సిడీని పొడగించింది. దాంతో 73 లక్షల మహిళలకు ప్రయోజనం కలగనుందని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖా మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. అంతేకాకుండా ఉజ్వల స్కీమ్ కింద మరో 75 లక్షల కొత్త కనెక్షన్లు ఇస్తామని వెల్లడించారు. అంతేకాకుండా కొన్ని నెలలుగా రష్యా నుంచి అతి తక్కువ ధరకే క్రూడాయిల్ కొనుగోలు చేస్తోంది. మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 90100 డాలర్లు పలుకుతుండగా రష్యా నుంచి 70 డాలర్లకే దిగుమతి చేసుకుంటోంది. దీంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు లాభాలు ఆర్జించాయి. ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు బదిలీ చేస్తున్నారు. 2023 జులైలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ 7.44 శాతంగా నమోదైంది. 15 నెలల గరిష్ఠానికి చేరుకుంది. మరింత పెరిగితే ఇబ్బందులు తప్పవు. అందుకే గ్యాస్ సిలిండర్ ధర తగ్గిస్తే కొంత ఉపశమనం లభిస్తుందని మోదీ సర్కారు భావించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ అతి త్వరలోనే గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గించబోతోందని నేటి మధ్యాహ్నం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనా పథకం లబ్దిదారులకు ఈ ప్రయోజనం దక్కనుంది. ఇప్పటికే కేంద్రం ఎల్పీజీ సిలిండర్లపై రూ.200 రాయితీ ఇస్తోంది. ఇప్పుడు అదనంగా రూ.200 వరకు తగ్గించనుంది. దాంతో పీఎంయూవై లబ్దిదారులు ఒక్కో సిలిండర్‌పై రూ.400 వరకు ఆదా చేసుకోవచ్చు. ఉజ్వలా పథకం లబ్దిదారులకు ఏడాది పాటు రూ.200 వరకు సబ్సిడీ పొడగిస్తూ 2023 మార్చిలోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గ్రామీణ ప్రజలు, పేదలకు ఎల్పీజీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో కేంద్రం 2016లో ప్రధాన మంత్రి ఉజ్వలా యోజనను ఆరంభించింది. ఎలాంటి డిపాజిట్లు లేకుండా వీరికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చింది. అర్హులైన లబ్దిదారులకు ఒక్కో సిలిండర్‌పై సబ్సిడీని బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తోంది. ఆగస్టు నెలారంభంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సవరించాయి. 19 కిలోల ఎల్పీజీ బండపై రూ.99.75 తగ్గించింది. దాంతో ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1680కి చేరుకుంది. అయితే 14.2 కిలోల గృహ అవసరాల సిలిండర్ ధరను మార్చి ఒకటి నుంచి తగ్గించలేదు. ప్రస్తుతం సబ్సిడీయేతర సిలిండర్ రూ.1100 నుంచి రూ.1120 వరకు ఉంటోంది. బహుశా సెప్టెంబర్ ఒకటి నుంచి డొమస్టిక్ సిలిండర్ల ధరలు తగ్గుతాయని అంచనా. 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిలో పావర్టీ లైన్) కుటుంబాల మహిళల కోసం 50 మిలియన్ల ఎల్పీజీ కనెక్షన్లను పంపిణీ చేయడానికి ప్రారంభించారు.

ఇది భారతదేశం యొక్క శక్తి!

కేంద్రం గ్యాస్ ధరను తగ్గించడంపై దీదీ విసుర్లు..

కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. విపక్షాల కూటమి 'ఇండియా' రెండు సమావేశాలు జరిగాయని, అందుకే కేంద్రంలో ఉన్న బీజేపీ ధరలు తగ్గించాయని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మమతా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'గత రెండు నెలల్లో ఇప్పటివరకు, 'భారత్' కూటమి యొక్క రెండు సమావేశాలు మాత్రమే జరిగాయి, ఈ రోజు మనం ఎల్పిజి గ్యాస్ ధరను రూ.200 తగ్గించడం చూస్తున్నాము. 'ఇది భారతదేశం యొక్క శక్తి! అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.

ఇది ఎన్నికల లాలీపాప్

గ్యాస్ ధర తగ్గింపుపై ఖర్గే విమర్శలు..

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను రూ.200 తగ్గించడంపై రాజకీయాలు మొదలయ్యాయి. అధికార పార్టీ.. రక్షా బంధన్కు ముందు దేశంలోని సోదరీమణులకు ప్రధాని మోడీ ఇచ్చిన బహుమతి అని అటుండగా.. మరోవైపు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష కూటమి ఎన్నికల బహుమతిగా విమర్శలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే.. ఇది ఎన్నికల లాలీపాప్‌గా అభివర్ణించారు. అది ఇప్పట్లో పనికి రాదని అన్నారు. ఎప్పుడైతే బీజేపీకి ఓట్లు తగ్గుతాయో.. ఎన్నికల కానుకల పంపిణీ మొదలైందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ట్వీట్లో పేర్కొన్నారు. ఇది తల్లులు మరియు సోదరీమణుల కోసం చూపించే గుడ్విల్ అని ఆయన అన్నారు. గత 9 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరను రూ.400 నుంచి రూ.1100కి పెంచిందని తెలిపారు. ద్రవ్యోల్బణం సామాన్యుడి జీవితాన్ని నాశనం చేస్తున్నప్పుడు, మీకు ఏ బహుమతి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 200 రూపాయల సబ్సిడీ ఇచ్చి దేశంలోని కష్టాల్లో ఉన్న ప్రజల కోపాన్ని తగ్గించలేమన్న విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని ఖర్గే సూచించారు. ఈసారి ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు బీజేపీకి మార్గాన్ని చూపడం ఒక్కటే ఆప్షన్గా ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చాలా రాష్ట్రాల్లో కేవలం రూ.500లకే పేదలకు సిలిండర్లు ఇవ్వబోతోందని.. ఇది రాజస్థాన్‌లో కూడా అమలు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీని తర్వాత వచ్చే ఏడాది ప్రారంభంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. అందుకే ఎన్నికలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను విపక్షాలు చూస్తున్నాయి. అయితే ఇది రక్షా బంధన్ నాడు దేశవ్యాప్తంగా ఉన్న తల్లులు, సోదరీమణులకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన కానుక అని అధికార పార్టీ నేతలు, కేంద్ర మంత్రులు చెబుతున్నారు.

కాంగ్..రేస్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చేసి టిక్కులు పెట్టమంటే ఎలా అంటూ మండిపడ్డారు. ఒక కుటుంబంలో ఒకరికంటే ఎక్కువ టికెట్ల అంశంపై సీనియర్ నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పీఈసీ వడపోత కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజు జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుందామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గాంధీభవన్లో జరిగిన భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పీఈసీ సభ్యులు భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, జీవన్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నాల లక్ష్మయ్య, వి.హన్మంతరావు, శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, సీతక్క, మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, మధుయాష్కీ గౌడ్, రేణుకా చౌదరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బలరాం నాయక్, సంపత్‌కుమార్, వంశీచందర్‌రెడ్డి, ప్రేంసాగర్‌రావు, సునీతారావ్, శివసేనారెడ్డి, బల్మూరి వెంకట్‌రావు, మిద్దెల జితేందర్లు పాల్గొన్నారు. అభ్యర్థుల ఖరారులో అనుసరించాల్సిన మార్గదర్శకాలు, వచ్చే ఎన్నికలకు ఎలాంటి వ్యూహాలు రూపొందించాలి, ఇతర పార్టీలతో పొత్తులు తదితర అంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చర్చించారు.

బీఆర్ఎస్‌కు కౌంటర్ వ్యూహం ఉండాలి

బీఆర్ఎస్ ఇప్పటికే ప్రచార రంగంలోకి దిగిపోయిందని, దళిత బంధు లాంటి పథకాల ద్వారా కొత్తగా నియోజకవర్గానికి మరో 10 వేల ఓటు బ్యాంకు తయారు చేసుకుంటోందని, ఈ ఓటు బ్యాంకును కౌంటర్ చేసేలా పార్టీ వ్యూహం ఉండాలని, వీలున్నంత త్వరగా అభ్యర్థుల వడపోత ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే మొదటి జాబితా విడుదల చేయాలని సమావేశంలో పాల్గొన్న నేతలు చెప్పినట్లు సమాచారం. కాగా కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తొలి సమావేశాన్ని హైదరాబాద్లో నిర్వహించాలని ఏఐసీసీని కోరుతూ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలతో తొలి జాబితా: మహేశ్‌కుమార్‌గౌడ్

సమావేశానంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. పీఈసీ సమావేశంలో దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించినట్టు చెప్పారు. దరఖాస్తుదారుల అన్ని వివరాలతో కూడిన నివేదికలపై చర్చించేందుకు సెప్టెంబర్ 2న పీఈసీ మరోమారు సమావేశమవుతుందని తెలిపారు. 4వ తేదీన స్క్రీనింగ్ కమిటీ రాష్ట్రానికి వస్తుందని, కమిటీ చైర్మన్ మురళీధరన్తో పాటు సభ్యులు సిద్ధిఖీ, జిగ్నేశ్ మేవానీలు మూడు రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండి అన్ని స్థాయిల్లోని నాయకత్వంతో మాట్లాడి నివేదికలు రూపొందిస్తారని చెప్పారు. తొలి జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన వారి పేర్లు ఉండాలని పీఈసీలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

పొత్తు పొరపాట్లు చేయొద్దు

ఈసారి ఎన్నికల్లో లెఫ్ట్తో పాటు ఇతర పార్టీలతో పొత్తుల అంశంపై కూడా పీఈసీ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొత్తుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని పొరపాట్లకు తావివ్వద్దని సూచించారు. 'గతంలో లాగా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీకి ఓట్ల బదిలీ జరగడం లేదు. మనం పొత్తుల పేరుతో వెళ్లి సీట్లు త్యాగం చేయడం వల్ల ప్రయోజనం లేదు. పొత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి..' అని వారు చెప్పినట్టు తెలిసింది.

60 చోట్ల భారీగా దరఖాస్తులు

కాంగ్రెస్ టికెట్ల కోసం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తే.. 60 నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. 45 నియోజకవర్గాల్లో 10 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, 5 నియోజకవర్గాల్లో 9 చొప్పున, 10 నియోజకవర్గాల్లో 8 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కొడంగల్, జగిత్యాలలో కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే రాగా, మిగిలిన చోట్ల 2 నుంచి 7 వరకు వచ్చాయి. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో 32 దరఖాస్తులు రావడం గమనార్హం.

సెప్టెంబరు 2న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

12వేల మంది లబ్ధిదారులకు అందజేత

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

ఎంపికైన లబ్ధిదారులతో మంత్రి వర్చువల్‌గా టెలికాన్ఫరెన్స్

హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఎంపికైన లబ్ధిదారులకు సెప్టెంబరు 2న ఇళ్లను కేటాయించనున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నగర పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కోసం ఆన్‌లైన్ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులతో మంత్రి వర్చువల్‌గా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి.. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.తమ కల నెరవేరబోతున్న సందర్భంగా మంత్రితో మాట్లాడిన బహదూర్‌పురా, ఆసిఫ్‌నగర్, సైదాబాద్, యూసుఫ్‌గూడ, బేగంబజార్, బోరబండ, చాంద్రాయణగుట్ట తదితర ప్రాంతాలకు చెందిన పలువురు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలి, ఆత్మగౌరవంతో గొప్పగా జీవించాలనే సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్టు మంత్రి తలసాని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన ర్యాండో మైజేషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆన్ లైన్ డ్రా నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 500 మంది చొప్పున 12 వేల మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. సెప్టెంబరు 2న లబ్ధిదారులకు జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల వద్ద పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. ఎవరెవరికి ఎక్కడెక్కడ ఇళ్లు కేటాయించారనేది అధికారులు తెలియజేస్తారన్నారు.

అభ్యర్థుల ప్రకటన త్వరలోనే చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీల్లా డైనింగ్ టేబుల్ పై అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించలేమన్నారు. క్యాడర్ తో మాట్లాడిన తర్వాతే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని, ప్రధాని పిలుపు మేరకు పెట్రోల్ పై అన్ని రాష్ట్రాలు పన్నులను తగ్గించి ధరలు తక్కువ చేస్తే, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పన్నులను తగ్గించకుండా ప్రజలపై భారం వేసిందని ఆయన మండిపడ్డారు.

సెప్టెంబర్ 1న భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు

అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించాలి

ముగింపు వేడుకల ఏర్పాట్లపై సిఎస్ శాంతి కుమారి సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలను సెప్టెంబర్ 1వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. వజ్రోత్సవ ముగింపు వేడుకల ఏర్పాట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణా చారి, దేశపతి శ్రీనివాస్, డీజీపీ అంజనీ కుమార్‌లతో కలిసి సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ హెచ్ఐసీసీలో జరిగే వజ్రోత్సవ ముగింపు ఉత్సవానికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, జడ్పీటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, డీసీసీబీ, డీసీఎంఎస్, రైతు బంధు సమితుల అధ్యక్షులు, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతో సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. సుమారు గంటసేపు దేశ భక్తి, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని కలిగించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ సందేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ వజ్రోత్సవ ముగింపు వేడుకలకు పటిష్ట నిఘా, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా..?

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : జమ్మూ కశ్మీర్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర హోదా కల్పించడంపై మరో రెండు రోజుల్లో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హోదా కల్పించడానికి గడువును నిర్ణయించాలని కేంద్రాన్ని కోరింది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది. జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హోదా శాశ్వతం కాదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఆగస్టు 31న ధర్మాసనం ముందు ఉంచుతామని వెల్లడించింది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- నర్సంపేట బీజేపి గ్రామ కమిటీని రద్దు చేసిన యువత
- ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిక
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి

దౌల్తాబాద్, ఆగస్టు 29, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని నర్సంపేట, తిరుమలాపూర్ గ్రామస్తులు ఎంపికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నర్సంపేట బీజేపి గ్రామ కమిటీని యువత రద్దు చేసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు దనియోజకవర్గంలో గెలిచిన నాటి నుండి నేటి వరకు చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపి పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి యువత చేరడం శుభపరిణామమన్నారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో దుబ్బాక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, నేడు బీజేపి ఎమ్మెల్యే రాకతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం తన కర్తవ్యంగా నియోజకవర్గానికి రావాల్సిన నిధులను మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో అందరూ సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, యువత బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని సూచించారు. నర్సంపేట గ్రామంలో రూ. 10 లక్షలతో డైనేజీ, రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి, స్థానిక హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతం తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన బోరు మోటారును ప్రారంభించి సిసి రోడ్డు, మాల సంఘం, మినీ ఫంక్షన్ హాల్ తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు డా. బిఆర్. అంబేద్కర్, చాకలి ఐలమ్మ, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, నర్సంపేట గ్రామ సర్పంచ్ వంచ స్వప్న జనార్దన్ రెడ్డి, తిరుమలాపూర్ సర్పంచ్ గడ్డమీది భాగ్య ఎల్లం, వైస్ ఎంపిపి శేఖర్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఇప్ప లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు స్టీవెన్‌రెడ్డి, ఎంపిటిసిలు జోడు నవీన్, బండారు దేవేందర్, ఏఎంసి దొమ్మాట మాజీ సర్పంచ్ మోహన్‌రావు, సర్పంచ్‌లు దార సత్యనా రాయణ, శ్రీనివాస్, చిత్తారి గౌడ్, స్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, మండల కో ఆప్షన్ అహ్మద్, దండోరా శివరాజ్, డైరెక్టర్లు నాగరాజు,ఇప్పదయాకర్,గంగాధర్‌రవిపాల్గొన్నారు.

బాధితురాలికి ఫోన్ అప్పగించిన ఎస్ఐ నరేందర్‌రెడ్డి

బెజ్జంకి, ఆగస్టు 29, మనం న్యూస్ః కోహెడ మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బోలుమల్ల జ్యోతి ఈనెల 25వ తేదీన గాగిల్లాపూర్ గ్రామంలో ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ విషయమై బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిఈఐఆర్ పోర్టల్ ఆధారంగా ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి మంగళవారం ఎస్ఐ నరేందర్‌రెడ్డి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను గుర్తించి తిరిగి తనకు అప్పగించినందుకు ఎస్ఐ నరేందర్‌రెడ్డికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌ను సన్మానించిన దళిత వర్కింగ్ జర్నలిస్టులు

చేర్యాల, ఆగస్టు 29, మనం న్యూస్ః చేర్యాల పట్టణ కేంద్రంలో తహసీల్దార్ జోగినిపల్లి రాజేశ్వర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ పాత్రికేయుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజలకు రెవెన్యూపరమైన సేవలు అందించి ప్రజల్లో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్రోళ్ల నవజీవన్, దాసు మహేందర్, తాడెం యాదగిరి, సిలివేరు నవీన్‌కుమార్, మైసంపల్లి నాగరాజు, చింతల విజయ్‌కుమార్, నాగరాజు, మల్లిగారి బిక్షపతి, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో వచన కవిత పోటీలు

- మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్ః ప్రజాకవి కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవిత్వం పోటీలు నిర్వహిస్తున్నట్లు మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, ఉపాధ్యక్షులు అలాజ్‌పూర్ శ్రీనివాస్, ప్రముఖ కవి, రచయిత తైదల అంజయ్య, తెరసం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, మరసం ప్రతినిధి మామిండ్ల లక్ష్మారెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్‌లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని 25 సంవత్సరాలలోపు వయసున్న పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువతీ యువకులు తమ కవితలను పంపి ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలు, సమానత్వం, తెలంగాణ సాంస్కృతిక విశిష్టత, ఇతివృత్తాలుగా కవితలు రాయవచ్చని, ఇందులో ఏదేని అంశాన్ని ఎంచుకొని కవిత రాయాలన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 1500, ద్వితీయ బహుమతిగా రూ. 1000ల నగదు ప్రోత్సాహం ఇవ్వబడుతాయన్నారు. ఆసక్తి గలవారు సెప్టెంబర్ 6వ తేదీలోగా సిద్దిపేట ప్రెస్‌క్లబ్ మేనేజర్ మైసారెడ్డికి అందించాలని సూచించారు. వివరాలకు 94905 24724, 84999 90345, 94412 44773, 98668 62983 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

సమీకృత కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః కొండపాకలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ భవన సముదాయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావడంతో మిగతా చిన్న చిన్న పనులు అన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని, మరో పదిహేను రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, నాయకులు ఉన్నారు.

ప్రజలపై భారం మోపుతున్న కేంద్రం

- కేంద్ర ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా సమరశీల పోరాటం
- సిపియం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్ః కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై నిత్యావసరాలు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు పెంచి మోయలేని భారం మోపుతుందని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య మండిపడ్డారు. సిపియం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. బీజేపి పాలనలో సాధారణ మధ్యతరగతి ప్రజలపై ధరల పెరుగుదలతో విపరీతమైన భారం పడుతుందన్నారు. మత కలహాలను రెచ్చగొడుతూ ఓటుబ్యాంకు పొందడానికి బీజేపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వ్యతిరేక విధానాలపై, ధర పెరుగుల, నిరుద్యోగ సమస్యలపై సిపియం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముస్లింలు, హిందువులు కలిసి నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘటనను గుర్తు చేశారు. అసైన్డ్ భూములను ప్రజల వద్ద నుండి తీసుకొని అమ్మడానికి పెట్టారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. సెప్టెంబర్ 1 నుండి 7వ రకు ప్రభుత్వ విధానాలపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 16వ తేదీన సిద్దిపేటలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, నాయకులు శశిధర్, కళావతి, భాస్కర్, రవికుమార్, అరవింద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు అన్నారు. మంగళవారం మండలంలోని దుద్దెడ, బందారం గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యకర్తల ంతా ఏకతాటిపైకి వచ్చి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పంజాల అఖిల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గాలజులపాటి మధు, యూత్ అధ్యక్షులుగా బుడాల రాజు, గౌరవ అధ్యక్షులుగా శంభయ్యలతో కమిటీని నియమించారు. బందారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గంగుల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా బట్ట రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా స్వామిలతో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి

- జిల్లా స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరామ్

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాల సాయిరామ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో మంగళవారం హాకీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లడుతూ ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, క్రీడలతో ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడల్లో సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడం కోసం సీఎం కేసీఆర్ మంత్రి హరీష్‌రావు సహకారంతో అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ క్రీడ అయిన హాకీని అందరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ప్రతి రోజు కనీసం గంటసేపు ఆడుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో దౌల్తాబాద్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం, సిద్దిపేట జట్టుకు ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో మొదటి స్థానం వేద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో మర్పడగ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట సతీష్, సంయుక్త కార్యదర్శి దేవదాస్, వేణు, నవీన్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ల బహుకరణ

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని ప్రాథ మిక, ఉన్నత పాఠశాల విద్యా ర్థుల కోసం పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం వాటర్ ఫిల్టర్‌లను బహుకరిం చారు. విద్యార్థులు శుద్ధ నీటిని తాగడం కోసం 1991-91 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యా ర్థులు ఈ వాటర్ ఫిల్టర్‌ను అందించారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే సదుద్దేశంతో విద్యార్థుల ఆరోగ్య రీత్యా వారికి శుద్ధ నీటినంఅందించేందుకు ఈ వాటర్ ఫిల్టర్లను అందించడం జరిగిం దన్నారు. కావున విద్యార్థులు నిత్యం శుద్ధమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలవాలి

- రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్
- కొండపోచమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టిన నాయకులు

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాని రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ ఆకాంక్షించారు. మంగళవారం రోజున దేవి రవిందర్ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మండల కేంద్రం నుండి కొండపోచమ్మ ఆలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి కొండపోచమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టారు. ఈ సందర్భంగా దేవి రవిందర్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి మూడవసారి పోటీ చేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కేసీఆర్ గెలిచిన తర్వాత గజ్వేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో ఏళ్ల కుకునూరుపల్లి మండల సాధన అడిగిన వెంటనే అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ , మంత్రి హరీష్‌రావులదే అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలనా సౌలభ్యం కోసం అనేక జిల్లాలు, డివిజన్‌లు, మండలాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన చేరువ చేశారన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మూడవసారి సీఎంగా కేసీఆర్ మరోసారి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర సభ్యురాలు కోల సద్గుణ రవిందర్, సర్పంచ్‌లు కిరణ్ కుమార్‌చారి, కోల శ్రీనివాస్, తాడెం దశరథం, ఎల్లాయిగూడెం సర్పంచ్ రాములు, పిటి వెంకటాపూర్ సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ లక్ష్మణ్‌రాజు, ఆత్మకమిటీ డైరెక్టర్ పాల శంకర్, మాజీ ఎంపిటిసి మహేందర్, సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, తూము శ్రీకాంత్‌రెడ్డి, తెరాస పార్టీ గ్రామ, మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తొగుట, ఆగస్టు 29, మనం న్యూస్ః తొగుట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాసర్ల స్వామి కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తొగుట మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాసర్ల నర్సింలు మంగళవారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి తోచిన విధంగా సహాయం చేసే ప్రజా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజు, బిక్షపతి, మల్లేశం, భూపతి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్ః కుకునూరుపల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాల్లో పండుగ వాతావరణం

- ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల పంపిణీతో రైతుల కళ్లల్లో ఆనందం
- రైతులతో రాజకీయం చేయొద్దన్న ఎమ్మెల్యే పెద్ది..

చెన్నారావుపేట, ఆగస్ట్ 29, మనం న్యూస్ : 2023 మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వడగండ్ల వర్షానికి చెన్నారావుపేట మండలంలో దెబ్బతిన్న పంటలకు రూ 6 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేశారు. మంగళవారం అమీనాబాద్ క్లస్టర్ గ్రామాల్లో 2066 ఎకరాలో నష్టపోయిన 2248 మంది రైతులకు రూ 2 కోట్ల 7 లక్షల విలువైన చెక్కులను పెద్ది పంపిణీ చేశారు. నష్టపోయిన ఏ పంట అయినా ఎకరాకు రూ 10 వేల నష్టపరిహారం చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించి ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కిందని ఈ సంవత్సరం-2023 జనవరి నెలలో నర్సంపేట నియోజకవర్గంలో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం జరిగింది జరిగిన పంట నష్టానికి సంబంధించి సీఎం కేసీఆర్ కి విన్నవించగా వారే స్వయంగా నూట ఒక్క డిగ్రీల జ్వరంతో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగంతో నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించి పంటను కోల్పోయిన రైతుల కన్నీళ్లను తుడిచి ఓదార్చాడని, పంట ఏదైనా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల రూపాయలు చొప్పున ఇస్తానని ఆనాడు మాట ఇచ్చాడు.. వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులు ఎంతమంది ఉన్నా, అంతమందికి చెక్కు రూపంలో డబ్బులను ఇప్పించాలని అనుకున్నది నేడు నెరవేరిందన్నారు. 2013 లో వడగళ్ల వాన పడ్డప్పుడు అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేకపోయారన్నారు.

రైతులతో రాజకీయాలు చేయొద్దు.

నర్సంపేట నియోజకవర్గంలో 42,000 పైచిలుకు ఎకరాల పంట నష్టం కాగా 42 కోట్ల రూపాయల నిధులు వచ్చాయన్నారు..ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల వివరాలు వివరించారు చెన్నరావుపేట మండలం అమీనాబాద్ క్లస్టర్ గ్రామాలు : (అమీనాబాద్, పనికర, టేకులకుంట తండా, దీక్షకుంట, అమీన్‌పేట ఖాదర్ పేట, సూర్యాపేట తండా, గొల్లభామ తండా, గొల్లపల్లి, పత్తి నాయక్ తండా, శంకరం తండా, బాపు నగర్, కందిగడ్డ తండా)

మొత్తం పంటనష్టం (ఎకరాల్లో) : 2066

మొత్తం రైతులు : 2248

చెక్కుల మొత్తం: 2,06,69,500/-

నియోజకవర్గంలో రాజకీయలకతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం అందిస్తామన్నారు. ప్రత్యేక చొరవతో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందచేసిన సీఎం కేసీఆర్ కి , స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా రైతులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి, మండల పార్టీ కన్వీనర్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, క్లస్టర్లు భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్ : పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలినేని స్వామి రావు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీపై నమ్మకంతో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మునిగాల సురేందర్ రావు, విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రవీందర్ గౌడ్

స్టేషన్గన్పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ : స్టేషన్గన్పూర్ మరియు ఇప్పగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంని జిల్లా మాత శిశుఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ సందర్శించి పలు సలహాలు సూచనలు చేశారు. గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత మన పైనే ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ విద్య అందరికీ వైద్యం అందరిదీ అనే నినాదంతో ఏర్పడుతున్న ఈ కార్యక్రమంలో మన వంతు పాలుపంచుకొని న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే ఘన్పూర్ కు ఒక ప్రాధాన్యత సంతరించుకున్నదని ఇక్కడి నుండి ఎంతో మంది డాక్టర్లు ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజల మన్ననలు పొందారని వారు గుర్తు చేశారు కిందిస్థాయి అధికారులు డాక్టర్ల శ్రమ కొద్ది పని చేయడం వల్లనే మనం ఈ స్థాయికి చేరామని ఇది మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, స్టేషన్ ఘన్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస, జిల్లాలోని వివిధ పిహెచ్‌సి లోని మహిళా మెడికల్ ఆఫీసర్స్, డాక్టర్ జనార్ధన్ డాక్టర్ ఇంజమం అలి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్

కాటారం, ఆగస్టు 29, మనం న్యూస్ : కాటారం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్స్ తమ డిమాండ్స్ ప్రభుత్వం నెరవేర్చాలని మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వచ్చే నెల 11 నుండి అంగన్వాడి సెంటర్లు మూసివేసి, మండల కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు,హెల్పర్స్ నిరావధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు.

దివ్యాంగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, ఆగస్టు 29, మనం న్యూస్ : దివ్యాంగులాకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గీసుగొండ మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన దివ్యాంగులతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం దివ్యాంగులకు ఫించన్ రూ 4016/- చేస్తు ఇచ్చిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని అన్నారు. వైకల్యం అనేది శరీరానికే గానీ లక్ష్యానికి, మనసుకు కాదని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. తెలంగాణ ఎక్కడ ఉన్నది అనే స్థితి నుంచి ప్రపంచమంతా తెలంగాణ వైపే చూసే స్థితికి చేరిందన్నారు. తిండిలేక ఇబ్బందిపడ్డ తెలంగాణ దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరింది 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివద్ధి తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అడ్డుపడుతున్నారు. బిజెపి నాయకులు గ్రామాలలో కనిపిస్తే తెలంగాణకు ఏమి చేసారో చెప్పాలని నిలదీయాలని ప్రజలకు సూచించారు. దశాబ్దాలకాలం పాలించిన కాంగ్రెస్లో సోయితప్పిన మాటలు మాట్లాడుతున్నారు నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో దివ్యాంగులకి కూడా ఉద్యగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ, ఏంపిపిలు, జెడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, ఎంపీడీఓ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 29, మనం న్యూస్ : వెంకటాపురం నుగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తలతో కలిసి ఆయన తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు మెమోరండం సమర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ ఇక్కడ కళాశాల లేకపోవడంతో మధ్య తరగతి విద్యార్థులు ఏటూరునాగారం, భద్రాచలం, కొత్తగూడెం, హనుమకొండ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే వీలు కుదరక చదువులను మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల వెంటనే ఏర్పాటు చేయని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బట్టా స్వామి, వెంకటాపురం మండల నాయకులు టేకుల మల్లికార్జున్, గారాపు రాజు, విష్ణు మురళి, రాకేష్ పాల్గొన్నారు.

కిట్స్ వరంగల్ లో జాతీయ క్రీడా దినోత్సవ సంబురాలు-2023

వరంగల్, ఆగస్టు 29, మనం న్యూస్ : కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్-కిట్స్ డబ్ల్యు) వారిచే ''జాతీయ క్రీడా దినోత్సవం-2023 సందర్భంగా విద్యార్థుల ప్రయోజనం కోసం ప్లేఫీల్డ్స్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ''వన్ మైల్ రేస్'' నిర్వహించారు అని కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదర భావాన్ని, జాతీయ సమగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అదనపు డిసిపి సంజీవ్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ప్లే ఫీల్డ్స్‌లో ''వన్ మైల్ రన్నింగ్ రేస్'' కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పింగిలి రమేష్ రెడ్డి తో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కిట్స్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కార్యనిర్వాహక ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల బందం ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అదనపు డిసిపి పి సంజీవ్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు జాతీయ సమగ్రతను పెంపొందించడానికి వివిధ ఆటలు, క్రీడలలో పాల్గొనవలసి ఉంటుంది మ్యాచ్‌లో ఓడిపోతే ఆటగాళ్లు నిరాశ చెందకూడదు భవిష్యత్ పరిణామాల కోసం వారు దానిని స్పోర్టివ్‌గా తీసుకోవాలి ఫలవంతమైన కెరీర్‌లో గొప్ప విజయాన్ని సాధించాలని మీ అందరి ఆటగాళ్లను కోరుకుంటున్నానుఅని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పింగిలి రమేష్ రెడ్డి మాట్లాడుతూ వన్ మైల్ రన్నింగ్ రేస్ ఈవెంట్ లో 180 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అనంతరం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్, పీఈ, డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిసికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి ప్రభాకర్ చారి, పీఈ అధ్యాపకులు కె వెంకట స్వామి, పి నాగ రాజు, ఎస్ మహేష్, 180 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి

హసన్‌పర్తి, ఆగస్టు 29, మనం న్యూస్ : హసన్‌పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ క్రీడలను ప్రారంభించారు. హసన్‌పర్తి క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల పోటీలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను కనబరుచుకొని మండల, జిల్లా స్థాయిలో గెలపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో హసన్‌పర్తి మండలం యొక్క పేరును తీసుకురావాలని తెలిపారు. అనంతరం బాలుర వాలీబాల్ క్రీడలను బాలురతో ప్రారంభించి ఉత్తేజపరిచారు. మండల విద్యాధికారి రామ కిషన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పిటిసి రేణికుంట్ల సునీత ప్రసాద్, 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భైరవని కుమార్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, మనబడి మన బాధ్యత ఇంచార్జ్ దోమ కుమార్, పాఠశాల చైర్మన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఎస్ఎంసి చైర్మన్లు దేవేందర్, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు భాషబోయిన బిక్షపతి, వరకోటి వాసుదేవారావు, పిఇటి లు సాంబమూర్తి, రజనీకాంత్, సాంబయ్య, వినోద, శ్రీలత, రఘురాం, లక్ష్మి, హసన్‌పర్తి మండల ఎస్జిఎఫ్ కార్యదర్శి భాషబోయిన బిక్షపతి పాల్గొన్నట్లు తెలిపారు.

103 కులాలకు 22 సీట్లు 2 కులాలకు 56 సీట్లా

- బహుజన బిడ్డ నాగూర్లకే బిఆర్ఎస్ అభ్యర్థి టికెట్ ఇవ్వాలి

పరకాల, ఆగస్టు 29, మనం న్యూస్ : పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులతో సందెల సునీల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2001 నుండి నాగూర్ల వెంకన్నతో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వాళ్లలో ఒకరిని అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి వెంట ఎవరు లేరని కుల సంఘాల నాయకులు బహుజనులు ఎస్సీ ఎస్టీ మైనార్టీల లేకుండా ఎలా గెలుస్తారో అని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు నాగూర్ల వెంటే ఉన్నారని తెలిపారు. అదేవిదంగా ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ నాగూర్ల వెంకన్న అధిష్టానం చెప్పిన ప్రతి పనిని తూచా తప్పకుండా పాటించారని, కెసిఆర్ పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని, మొదటినుండి తెలంగాణ ఉద్యమంలో ఉన్న వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రంలో ఆరే సామాజిక వర్గానికి ఒక సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమని, 103 కులాలు ఉన్న వారికి 22 సీట్లు ఇచ్చి, రెండు కులాలు ఉన్న వారికి 56 సీట్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. అనంతరం ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి అనంతట తాను తప్పుకోవాలని లేనియెడల బహుజనులందరం కలిసి ఎమ్మెల్యే చల్లాను ఓడిస్తామని, ధర్మారెడ్డి 2000 కోట్లు 2000 ఎకరాలు సంపాదించారు తప్ప ఎవరికి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల బతుకులు మారాలంటే బహుజన బిడ్డ నాగూర్ల వెంకన్నకు టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల శంకర్రావు, గుండెకారి రంగారావు, హింగే శివాజీ, వంచనగిరి వీరేశం, ఇంగ్లీ శివాజీ, గుర్రం రఘు, బాధరాగాని రాకేష్: బాబుమియా, చిరంజీవి, హేండిగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమం

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 29, మనం న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలోని వెంకటాపురం పిహెచ్‌సీ లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారిని భవ్యశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 198 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. వీరిలో 28 మంది నుండి రక్త నమునాలను సేకరించి ములుగు లోని టీ హబ్ కు పంపించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కొందరు మహిళలకు పలు రకాల ప్రెగ్నెన్సీలకు సంబంధించి, ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ఫలితాల సమస్యలపై వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ను డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. అంతకుముందు మండలంలోని నుగూరు ఆరోగ్య మహిళ క్లినిక్ ను జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్ కుమార్‌తో కలిసి సందర్శించి తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన వారి రిపోర్టులను, రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు జ్యోతి, అస్మిత, నాజ్మీన్ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

- నిత్యం ప్రజల సమస్యల కోసం పనిచేసే నాయకుడు రోహిత్ రెడ్డి..!
- ఎమ్మెల్యేను పూలమాల శాలువాతో సన్మానించిన జీవన్గి బిఆర్ఎస్ నాయకులు

తాండూరు ఆగస్టు 29 మనం న్యూస్.తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించారాని జీవన్గి బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ తొలి జాబితాలో తాండూరుఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి టికెట్ దక్కిన సందర్భంగా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మునిందర్ రెడ్డి, వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భీమ్ రెడ్డి, బసప్ప, మోహన్,వెంకటప్ప, దేవేంద్రప్ప,నర్సి ములు, నర్సప్ప, బవంతప్ప,చెంద్రప్ప,శివకుమార్ తదితరులు కలిసి సోమవారం రోజు హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ..ఎమెల్యేగా ఉన్నా.. లేకపోయినా ఆయన ప్రజల కోసం ఆలోచించే నాయకుడని, అటువంటి నాయకుడికి అండగా ఉండవలసిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నాయకత్వాన్ని తాండూ ర్ ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే తాండూర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో తాండూరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని చెప్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలోనే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి అవకాశం కలిపించడంతో ఎమ్మెల్యేను కలిసేం దుకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు బారు లు తీరుతున్నారు.

బషీరాబాద్‌కు సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరు

- రూ.10.60 కోట్ల నిధులు కేటాయింపు
- జీవో 490 జారీ చేసిన వైద్య విధాన పరిషద్
- ఎమ్మెల్యే 'పైలెట్' కృషి ఫలితం
- సంతోష వ్యక్తం చేసిన బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి (రాజు పటేల్)

బషీరాబాద్ ఆగస్టు 29 మనం న్యూస్ తాండూరు ప్రాంతంలో అత్యంత వెనుకబడిన బషీరాబాద్ మండలంకు మంచి రోజులు వచ్చాయి. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన ప్రతిపాదన తో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ వైద్య విధాన పరిషద్ జీవో 490 ని జారీ చేసింది. సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంకు రూ.10.60 కోట్లు మంజూరు చేశారు. బషీరాబాద్ కు మంజూరు చేసిన సామాజిక ఆరోగ్య కేంద్రంతో మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో వస్తాయని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం బషీరాబాద్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉంది. ప్రభుత్వం మంజూరు చేసిన సామాజిక ఆరోగ్య కేంద్రం పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బషీరాబాద్ కు 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రను మంజూరు చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్ రావు గారికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.బషీరాబాద్ మండలంకు 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఆరోగ్య శాఖ మంత్రివర్యు లు హరీష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు అని మరియు సంతోష వ్యక్తం చేసిన బషీరాబాద్ మండల్ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి.

కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

- గాంధీ విగ్రహానికి వినతి పత్రం

తాండూరు ఆగస్టు29 మనం న్యూస్. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట చేపట్టింది. సమ్మెలో భాగంగా మంగళవారం సమ్మె 15 రోజుకు చేరుకుంది ఇందులో భాగంగా సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు తాండూరు పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి గాంధీ చౌక్ లో గాంధీ విగ్రహానికి తమ సమస్యల పరిష్కార డిమాండ్ ల పత్రాన్ని అందించి నిరసన చేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కే శ్రీనివాస్, మరియు ఏఎన్ఎంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం కోసం గత నెల 31వ తేదీ నుంచి సమ్మె చేస్తున్న కూడా స్పందించడం లేదని అన్నారు కాంట్రాక్ట్ గా పని చేస్తున్న మాకు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని అలాగే నూతన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు మరోవైపు ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మాసిస్టులను ఏఎన్ఎం లను హెల్త్ అసిస్టెంట్లను డైరెక్ట్ గా రెగ్యులర్ చేయాలని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే మా డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎం అధ్యక్షులు వెంకటమ్మ ఉపాధ్యక్షుడు శ్రీదేవి కోశాధికారి భారతి మరియు నాయకులు పుష్ప మాధవి నవిత వైదేవి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

రామయ్య కోచింగ్ సెంటర్లో టెట్, డియస్‌సి

- అభ్యర్థుల కొరకు జిల్లాల వారిగా ఉచితంగా ఆన్లైన్ టెస్టు

ఎల్బీనగర్ ఆగస్టు 29 (మనం న్యూస్) తెలంగాణలో టెట్, డి.యస్.సి లకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కొరకు 33 జిల్లాల వారిగా ఉచితంగా గ్రాండ్ టెస్ట్ లను నిర్వహిస్తున్నట్లు రామయ్య కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ సిరికొండ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 03 ఆదివారం నుండి సెప్టెంబర్ 07 గురువారం వరకు సబ్జెక్ట్ వారిగా టెట్ ఎగ్జామ్స్, సెప్టెంబర్ 08 శుక్రవారం నుండి సెప్టెంబర్ 12 మంగళవారం వరకు టెట్ గ్రాండ్ టెస్టునిర్వహణ ఉంటుందని అని తెలిపారు . డి.యస్.సి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కొరకు ప్రతి ఆదివారండి.యస్.సి ఎగ్జామ్ రోజు వరకు గ్రాండ్ టెస్ట్ లు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.ప్రతి అభ్యర్థి విజయమే మా లక్ష్యం అని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి పఠనా సమార్థ్యాన్ని మెరుగు పరుచుకుని విజయం సాధించాలని ఆకాంక్షిం చారు.గ్రాండ్ టెస్ట్ లు అన్ని కూడా రామయ్య కాంపిటీటివ్ కోచింగ్ సెం టర్ మొబైల్ ఆప్ నందుని ర్వహిం చడం జరుగుతుంది అని అన్నారు. టెస్ట్‌లు వ్రాయాలనుకునే అభ్యర్థులు ప్లే స్టోర్ నుండిరామయ్య కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్ మొబైల్ ఆప్ డౌన్లోడ్ చేసుకుని వారి వారి జిల్లా బ్యాచ్ చేరాల్సి ఉంటుందని బ్యాచ్ కోడ్ ఎగ్జామ్ సంబంధిత వివరాల కోసం 9246208422, 888555 5202, 8008954440 నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

తెలంగాణలో మల్లొక్కసారి రైతు సర్కార్

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఆగస్టు 29 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో మంగళవారం నాడు వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు అనంతయ్య, బిజెపి నాయకులు అశోక్, బీఎస్పీ నాయకులు కావలి మల్లేశం, రాజు ఎర్రవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి నాయకులు రవీందర్ రెడ్డి,శ్యామ్,చంద్రయ్య మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నర్సింలు గౌడ్, రమేష్, అశోక్, ఆనంద్, మాణయ్య, రాజు, నగేష్, ప్రశాంత్, సురేష్, రైమత అలీ, సల్లావుద్దిన్ వారి అనుచరులు కాంగ్రెస్, బిజెపి బీఎస్పీ పార్టీల నుండి 180 మంది భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యులు సామల రాంరెడ్డికి శుభాకాంక్షలు

ఎల్బీనగర్ ఆగస్టు 29(మనం న్యూస్) తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమ ండలి సభ్యులుగా నియమించబడిన ఆర్కే పురం డివిజన్ చిత్రా లేఔట్ కాలనీ వాసు లు సామల రాంరెడ్డి కి శుభాకాంక్షలు తెలియచేసిన చిత్రా లేఔట్ కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు రేగట్టే సుధాకర్ రెడ్డి,కృష్ణారెడ్డి, సద్గుణ,మర్రి సత్యనారాయణ రెడ్డి,లింగారెడ్డి,కిషోర్ రెడ్డి, నర్సింగ రావు, వాణిశ్రీ,శ్రీనివాస రావు, శంకర్, విజయ్ పాల్గొన్నారు.

నిరంతరం చదువుతోపాటు గ్రౌండ్ వర్కౌట్ ముఖ్యం

ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్

ఎల్బీనగర్ ఆగస్టు 29(మనం న్యూస్) ఎస్సై జాబ్ సాధించాలంటే నిరంతరం చదువుతోపాటు గ్రౌండ్ వర్కౌట్ కూడా ఎంతో ముఖ్యమని ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్ అన్నారు. నందు ఆర్మీ అకాడమీలో శిక్షణ తీసుకున్న విద్యార్థి హర్ష ఢిల్లీలో ఎస్సైగా సెలెక్ట్ అవడంతో మంగ ళవారం హర్షనీ ఘనంగా సన్మానించారు. నందు నాయక్ మాట్లాడు తూ ఢిల్లీలో ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అకాడమీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారు అని సలహాలు సూచనల కోసం హర్షను తీసుక రావడం జరిగిందన్నారు. వాళ్లకి ఒక ఆదర్శంగా ఉంటుందని వాళ్ల సమక్షంలో ఎస్సైగా సెలెక్ట్ అయిన హర్షను నందు ఆర్మీ అకాడమీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాకుండా కేంద్రంలో కూడా సత్తా చాటుతున్నారు అని అన్నారు. విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అకాడమీ ఎప్పుడు ముందుంటుంది అన్నారు. శిక్షణ తీసుకున్న విద్యార్థులు నిజాయితీగా కష్టపడితే ఉద్యోగం సాధించడం ఏమి కష్టం కాదని వాళ్లకు సూచనలు ఇవ్వడం జరిగింది.

కర్ణాటక వైద్యశాఖ మంత్రిని సన్మానించిన బషీరాబాద్ మండల ప్రజా ప్రతినిధులు

బషీరాబాద్ ఆగస్టు 29 మనం న్యూస్ బషీరాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప టెంపుల్ ఆలయంలో మంగళవారం రోజు కర్ణాటక వైద్య శాఖ మంత్రి శరణు ప్రకాష్ పటిల్ ను ఆలయ కమిటీ వారు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు అదేవిధంగా కొర్వి చెడ్ (గని) గ్రామంలో వెంకటేశ్వర దేవాలయంలో కమిటీ సభ్యులు కర్ణాటక వైద్య శాఖ మంత్రిని శరణు ప్రకాష్ పాటిల్ ను ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు సాయి గౌడ్, ఎంపిటిసి వడ్డే శ్రీనివాస్, పవన్ ఠాకూర్, వడ్డే లక్ష్మణరావు, కలల్ నరసింహులు గౌడ్, బోయ అశోక్, జగనాథ్ ,దన్ సింగ్, షెడంతాలూకా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అమృతయ్య గౌడ్, రబ్బాని, రాము ప్ప ,జగ్గప్ప, సత్యం సార్, గోపాల్ ,జేగ్గ, షకీల్ పాష, బాలప్ప, తదితరు లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జాగిర్యాల్ బుల్స్ యూత్ సభ్యులు

భీంగల్ ఆగస్టు 29 (మనం న్యూస్) భీంగల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన బుల్స్ యూత్ సభ్యులు మంగళవారం ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ముత్యాల సునీల్ కుమార్ ని ఎమ్మె ల్యేగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని వారు తెలిపారు. చేరిన వారిలో యూత్ అధ్యక్షులు ప్రశాంత్,శ్రీకాంత్,రాకేష్,శేకర్, ఆనం ద్,లక్ష్మీనారాయణ, మహేష్, ప్రతిఫ్, సంజయ్,అరవింద్, శివ, ప్రణయ్,శ్రీనివాస్, శ్రీధర్,రాజేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో చిన్నారెడ్డి, పల్లె శేఖర్,రాజేశ్వర్,సత్యనారాయణ, కొరాడి లింబాద్రి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించడం హర్షనీయం

- బీజేపి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్ః కేంద్రం ప్రభుత్వం దేశంలోని మహిళలకు రాకీ పౌర్ణమి కానుకగా గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించడం హర్షనీయమని బీజేపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 200ల చొప్పున తగ్గించిందని, ఉజ్వల పథకం కింద వంట గ్యాస్ పొందిన వారికి సబ్సిడీ కింద రూ. 200లు ఇస్తుండగా ప్రస్తుత తగ్గింపుతో వారికి రూ. 400 మేర ప్రయోజనం చేకూరనుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తగ్గింపు నిర్ణయంతో దేశంలోని 33 కోట్ల మంది వినియోగదారులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై సుమారు రూ. 7500 కోట్లు భారం పడుతుందన్నారు. అయినా పేద, మధ్యతగరతి వారిని దృష్టిలో ఉంచుఒకిన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ధరలు తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

పేదలను ఆదుకునే నాకే జనగామ టికెట్ ఇవ్వాలి

- పార్టీని ఏకతాటిపైకి తీసుకువస్తా
- సీఎం కేసీఆర్‌ను కోరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్

చేర్యాల, ఆగస్టు 29, మనం న్యూస్ః పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ వారి క్షేమాన్ని కోరుకునే బిసి బిడ్డనైన తనకు జనగామ బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ సీఎం కేసీఆర్‌ను కోరారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మొదటి జాబితాలో 115 మందికి టికెట్లు కేటాయించినట్లు ప్రకటించారని, కానీ జనగామ మాత్రం పెండింగ్‌లో ఉంచారని, కావున జనగామ టికెట్ తనకే ఇవ్వాలని ఆయన కోరారు. జనగామ నియోజకవర్గంలో పార్టీ వర్గాలుగా విడిపోయి గ్రూపులలో చొరబడి ఒకరినొకరు దూషించుకుం టున్నారన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే విధంగా నేడు జనగామ పరిస్థితి ఏర్పడిందన్నారు. అందరూ సమన్వయంతో ఉండాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు విన్నవిస్తున్నానన్నారు. తమకు ఇంత వరకు ఎలాంటి అవకాశాలు రానప్పటికీ ఏ రోజు కూడా పార్టీ కార్యక్ర మాలు కాదనకుండా చేశామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా చెక్కులను అందించినట్లు తెలిపారు. అదేవిధంగా వైద్యానికి డబ్బులు లేని పేద బడుగు బలహీన వర్గాల వారి కుటుంబాలను ఆదుకున్న తనకు జనగామ టికెట్ కేటాయించాలని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డివైడర్ నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- కాంట్రాక్టర్‌ను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో డివైడర్ల నిర్మాణం జరుగుతుండడంతో రోడ్డుపైనే మెటీరియల్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా రని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ. 22 లక్షలతో డివైడర్ల నిర్మాణం చేపట్టడంతో కాంట్రాక్టర్ దగ్గర ఉండి పనులు జరిపించకపోడంతో ఫోన్‌లో కూలీలతో మాట్లాడడంతో డివైడర్ నిర్మాణంలో నాణ్యత లోపించడం జరుగుతుందన్నారు. డివైడర్ నిర్మాణానికి మెటీరియల్ రోడ్డుపైనే కుప్పలుగా పోసిన ప్పటికీ వన్ సైడ్ నిర్మాణం పూర్తయినప్పటికీ రోడ్డుపై ఇసుక, కంకర అక్కడక్కడ అలాగే ఉండడంతో ద్విచక్ర వాహనదారులు కిందపడుతున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వాహనాలకు, పాదచారులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పని జరిగిన వెంటనే రోడ్డును శుభ్రపరచా లని కోరారు. ఈవిషయంపై కాంట్రాక్టర్‌ను అడగగా ఎలాంటి సమాధానం చెప్పకుండా చేతులు దులుపుకొని వెళ్లడంపై ఆగ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు. సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బాగుపడ్డది కేసిఆర్ కుటుంబమే

గుండాల, ఆగ ష్టు 29(మనం న్యూస్)ః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు పార్టీలకతీతంగా సబ్బండ వర్గాల ప్రజలు కొట్లాడితే వచ్చిన తెలంగాణలో బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబమేనని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆరోపించారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది విద్యార్థులు బలిదానాలు చేసుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ మనసు చెలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని 9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేసి నిత్యవసర వస్తువులు కరెంటు బిల్లులు బస్సు చార్జీలు అధికంగా పెంచి సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు కేసీఆర్ ధన బలం ఉన్న వారికే టికెట్ ఇచ్చారని డబ్బులతో అధికారంలోనికి రావాలని చూస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ నాలుగు వేల రూపాయల పింఛన్ 500 రూపాయలకు గ్యాస్ గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తుందని అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు అనంతరం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అందేం సంజీవరెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉండడం పార్టీకి కొండంత అండని అన్నారు 9 సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో సామాన్యులు బడుగు బలహీన వర్గాల ప్రజలు దగా పడి మోసపోయారని రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి కోట్ల డబ్బులు సంపాదించి ధన బలంతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపిస్తూ అలాంటివారికి రాబోయే రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు అనంతరం స్థానిక సర్పంచ్ చిందం వరలక్ష్మీ ప్రకాష్ బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు వీరితోపాటు నూనె గూడెం ఇతర గ్రామాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ

కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి నూతల వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి గోల్కొండ యాదగిరి విశాలాక్ష్మి ఎల్ ఎన్ కే సోమిరెడ్డి మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తోపాటు నాయకులు అనపర్తి యాదగిరి సూదగాని రామచంద్రు పొడిచేటి వెంకన్న వనపర్తి భాస్కర్ ఎండి సిరాజ్ అత్తి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి నివాళులర్పించిన శేపూరి రవీందర్

చిట్యాల, ఆగస్ట్ 29(మనం న్యూస్): నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి సందీప్ తాత గుడిపాటి ముత్యాలు మృతి చెందడంతో పూలమాల లేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ముత్యాలు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పులుసు శ్రీనివాస్, రాజు, వెంకన్న,నరసింహ, స్వామి, శ్రీధర్ లింగస్వామి, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎండీఆర్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్,ఆగస్టు29,మనంన్యూస్ః పట్టణంలోని ఎండీఆర్ పాఠశాల నందు మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాకీక్రీడా మాంత్రికుడైన ధ్యాన్చంద్ జన్మదిన సందర్భంగా ఎండీఆర్ హై స్కూల్‌లో ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలకు చదువుతో పాటు ఆటల్లోనూ నైపుణ్యతను ఇవ్వడంలో మా విద్యాసంస్థ ముందు వరసలో ఉంటుందని, ప్రతి విద్యార్థి ఆటలపై సరైన దృష్టిని సాధించాలని పేర్కొన్నారు. ప్రతిసంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం కచ్చితంగా మా విద్యాసంస్థ నందు నిర్వహి ంచడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి శారీరక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పింగళి నర్సిరెడ్డి, పీఈటిలు ఎస్‌కే. మోయిన్, శీలం సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త హనుమాన్ దేవస్థాన యూత్ కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా పసులకాడి తిరుపతి నియామకం

మిరుదొడ్డి, ఆగస్టు 29, మ నం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రం లోని కొత్త హనుమాన్ దేవస్థాన యూత్ కమిటీని మంగ ళవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షులుగా పసులకాడి తిరుపతి, ఉపాధ్య క్షులుగా కుంట స్వామి, కుంట శేఖర్, కోశాధి కారిగా మహేష్, ఆకాష్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, అజయ్, సలహాదారులుగా కమలాకర్‌రెడ్డి, నరేష్‌కుమార్, సభ్యులుగా మధు, కర్ణాకర్, నవీన్, వెంకట్‌రెడ్డి, స్వామి, చందు, ఉదయ్, ఆంజనేయులు నరేందర్, కృష్ణతోపాటు తదితరులను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన తిరుప తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవం గా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. భక్తులు, యూత్ సభ్యులు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ హయాంలోనే విద్యార్థుల నిరుద్యోగుల ఆత్మహత్యలు

కోదాడ,ఆగష్టు 29మనం న్యూస్:విద్యారంగా అభివృద్ధికి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా అని కోదాడ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి,విభాగం యువజన విభాగం నాయకులు ప్రశ్నించారు మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో విద్యార్థి,యువజన నాయకులు మాట్లాడుతూ 610 జీవో చైర్మన్‌గా ఉత్తంకుమార్ రెడ్డి ఉండి తెలంగాణ నిరు ద్యోగులకు అన్యా యం చేశారని ధ్వజమెత్తారు.మంత్రిగా ఉండి విద్యార్థి యువజనల గురిం చి పట్టించుకోని వారు నేడు ర్యాలీలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే విద్యార్థి,నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగాయన్నారు.విద్యారంగ సమస్యలను అన్నిటిని కేసీఆర్ ప్రభుత్వం పరిష్కారం చేసిందన్నారు. గురుకులాల ఏర్పాటు, సన్న బియ్యంతో భోజనం,మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠ శాలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి 20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు.ఐటీ సెక్టర్లో టియస్ఐ పాస్ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు.కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ప్రభుత్వ బడులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిరంతరం పర్యవేక్షిస్తూ,నూతన బడులను నిర్మిస్తున్నా

రని వారన్నారు.కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు లేకనే నిరుద్యోగ యాత్రలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు డ్రామాలు,ఓట్ల కోసం ప్రజలకు గాళాలు వేయడంలో ఉత్తమ్ దంపతులు ఆరితేరా రన్నారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నాగుల్ పాషా,విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు నాని వంశీ, ఆసిఫ్, తరుణ్,బిఆర్ఎస్ పార్టీ యువజన,విద్యార్థి విభాగాలు పాల్గొన్నారు.

బస్ సౌకర్యం లేక విద్యార్థులకు ఇబ్బందులు

- ప్రైవేట్ వెహికల్స్ ను ఆశ్రయిస్తున్న విద్యార్థులు
- బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

చిట్యాల, ఆగస్ట్ 29(మనం న్యూస్): మండలంలో అన్ని రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో ప్రజలతో కలిసి ఆమె మాట్లాడారు. అనేక మంది పిల్లలు వివిధ ప్రాంతా ల్లో చదువుతున్నారని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు సరైన సమయా నికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తరగతులకు హాజరుకాలేకపోతున్నా రు. తప్పనిసరి పరిస్థితిలో ఆటోల్లో ప్రయాణించి ప్రమాదలకు గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. విద్య సంస్థల ప్రారంభం అనంతరం బ స్సులను పునరుద్దరించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నా రు. గ్రామాల్లో వుండే ప్రజలు చిన్న చిన్న పనులు చేసుకోవడానికి ఇతర గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వెంటనే అన్ని రూట్లకు ఆర్టీసీ బస్సులను పున రుద్దరించాలని కోరారు. చిట్యాల మునుగోడు షటిల్ బస్సు నడిపితే

చిట్యాల మండలం, మునుగోడు మండలంలో ఉన్న గ్రామాల్లో చాలా లాభం చేకూరుతుంది అని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని చెబుతున్న ఎమ్మెల్యే ఇక్కడి ప్రజలు, విద్యార్థుల గోస నీకు కనపడడం లేదా అని అన్నారు. ఇప్పటికైనా స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. లేనియెడల ఎమ్మెల్యే కు ప్రజలే బుద్ధి చెప్పుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్,మండల అడ్వైజర్ జిట్టా నర్సింగ్ రాజ్, నాయకులు అన్నమళ్ళ సైదులు, భీంపాక సైదులు, బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేశభాషలందు తెలుగు లెస్స, తేనేలొలుకు బాష

నాగార్జునసాగర్ ఆగస్టు 29 మనం న్యూస్:తెలుగు భాష ఉద్య మానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ తెలుగు భాషలోని రసమాధు ర్యాన్ని చవిచూడడం 9 కోట్ల ప్రజానీకానికి సాధ్యమని తెలిపారు తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని ,ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తుగా నేడు తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని అన్నారు. అదేవిధంగా తెలుగు బోధనోధ్యాపకులు సురేష్ మాట్లాడుతూ తెలుగు అనే పదంలోనే ఎంతో మాధుర్యం ఉందని తేనె లొనుకు భాష మన తెలుగు భాషని,అమ్మదనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు భాష అని విద్యార్థులకు వివరించారు. వ్యవహారిక భాష ఉద్యమకర్త గిడుగు రామమూర్తి పంతులు పుట్టినరోజున తెలుగు భాషా దినోత్సవం కావటం ఎంతో గొప్ప విషయం అన్నారు. గ్రాంథిక భాషలో వాడే పాత్యాంశాలను వాడుక భాషలోకి మార్చడంలో ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, ఆగష్టు 29(మనం న్యూస్):విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్ల య్య యాదవ్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్య క్రమంలో భాగంగా శాసనసభ కార్యనిర్వాహక మరియు న్యాయ వ్యవస్థ ల,శాసన సభ్యుల విధుల తీరును తెలుసుకోవడానికి వచ్చిన సందర్భంగా విద్యార్థులతో కలిసి ముచ్చటించారు.విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు,సైంటిస్టులు,పొలిటిషియన్ లుగా దేశం గర్వించే స్థాయికి ఎదగాలన్నారు.కన్న తల్లిదండ్రులకు,పుట్టిన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేను ప్రభుత్వ నిధులు వాటి ఖర్చు తీరును నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి

పర్యటనలో విద్యార్థులను పంపించిన ఎస్ఆర్ఎం పాఠశాల మేనేజ్ మెంట్ ను,తల్లిదండ్రులను,విద్యార్థులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు రాఖీ పండుగ సందర్భంగా ముందస్తుగా ఎమ్మెల్యే కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాఖీపౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవిత ధారణ జరుపుకోవాలి

- పురోహితులు విఠల రాజపున్నయ్య శర్మ

మిరుదొడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్ః ఈ నెల 31న రాఖీ పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవిత ధారణ కార్యక్రమాలు జరుపుకోవాలని పురో హితులు విఠల రాజపున్నయ్య శర్మ తెలిపారు. మంగళవారం మిరు దొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నిజశ్రావణ మాసం పౌర్ణమి రెండు రోజులు, ఈనెల 30 బుధవారం పౌర్ణమి ఉదయం 10ః 18 గంటలకు ప్రారంభమై 31వ తేదీ గురు వారం ఉదయం 8ః18 గంటల వరకు పౌర్ణమి ఉంటుం దన్నారు. బుధవారం ఉద యం 10ః18 నుండి రా త్రి 9 గంటల వరకు భద్ర కాలం ఉన్నం దున ఆ సమయంలో అన్నద మ్ము లకు రాఖీ కట్టకూ డదన్నారు. ఈనెల 31వ గురు వారం ఉదయం 6 గంటల నుండి 8ః18 గంటల మధ్య రాఖీ కడితే అన్నదమ్ములకు శుభం కలుగు తుందన్నారు.

స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి సెలక్షన్

చింతలపాలెం ఆగస్టు 29(మనం న్యూస్): చింతలపాలెం మండ లంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు ది.28,29 తేదీలలో రెండు రోజులు పాటు మండల స్థాయి అండర్ 14 నుండి అండర్ 17 సెక్షన్ల లో చింతలపాలెం మండలంలో 9 పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెట్ విభాగాలలో క్రీడలు నిర్వహించి నియర్ నియోజకవర్గస్థాయి క్రీడలకు విద్యార్థి విద్యా ర్థులను ఎంపిక చేయుటకు జరిగాయి. ఈ కార్యక్రమం మండల స్థాయి విద్యాధికారి సైదా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, సొసైటీ చైర్మన్ ,ఎంపీటీసీ సైదిరెడ్డి ,చింతలపాలెం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నారా యణరావు వివిధ స్కూల్స్ పీ ఇ టీ లు టీచర్స్ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీటీసీ భీమనపల్లి సైదులు

మునుగోడు, ఆగష్టు 29(మనం న్యూస్) ః మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయతీలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను కిష్టపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు భృణత్యాలు లైంగిక వేధింపులు కార్మిక వ్యవస్థ అరికట్టాలని అనాధ పిల్లలను గుర్తించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వ తి ,హెచ్ ఓ రమాదేవి,ఐసిపిఎస్ రాము,ఏఎన్ఎం స్వరూప,అంగన్వాడి టీచర్స్ ,శంకరయ్య స్వరూప రాణి, కమల, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో తెలుగు భాషా, క్రీడా దినోత్సవం

నిడమనూరు, ఆగస్టు 29 (మనం న్యూస్)ః నిడమనూరు సాం ఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాల నిడమనూరు నందు మంగళ వారం తెలుగు భాషా దినోత్సవం క్రీడ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం అరుణ మాట్లాడుతూ విద్యారు లు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని మాతృభాష అయి న తెలుగు పై పట్టు సాధించాలని ఆటలు స్నేహ భావాన్ని పెంపొం దిస్తాయి మానసిక దృఢత్వాన్ని పెంచుతాయి అదేవిధంగా చదువు కుంటే అన్ని రంగాల్లో ముందుకు రావచ్చని అన్నారు కార్యక్రమంలో పీటీలు ఎం నాగమ్మ వై భాగ్య లతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు

గొర్రెల యూనిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ

మునుగోడు ఆగష్టు 29(మనం న్యూస్) మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మండలనికి చెందిన 24 మంది లబ్ధిదారులకు మంగళవారం ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల అభ్యున్నత కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గొల్ల కురుమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి తండ్రికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిట్యాల, ఆగస్టు 29 (మనం న్యూస్): చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడి పాటి లక్ష్మినర్సింహా తండ్రి ముత్యాలు మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి నేతకాని కృష్ణయ్య.రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, టీపిసిసి అధికార ప్రతినిధి మేడి రవి చంద్ర, ఎల్లారెడ్డి గూడెం పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ప్రతిరోజూ కనీసం అరగంట క్రీడల్లో పాల్గొనాలి..
- క్రీడారంగంలోని ప్రతి ఒక్కరికి మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి
- 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఆగష్టు 29 (మనం ప్రతినిధి): ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన చలో మైదాన్ క్రీడా అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధాన్యచంద్ 1926నుండి సుదీర్ఘకాలం జాతీయ హాకీ జట్టుకు నాయకత్వం వహించారని, 1928, 1932,1936 ఒలంపిక్ పోటీలలో తన అద్భుత ఆట తీరుతో దేశానికి 3సార్లు స్వర్ణ పతకం సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మేజ

ర్‌ధ్యాన్ చంద్ సరైన సౌకర్యాలు, వసతులు లేనప్పటికి ఒలంపిక్స్‌లో అద్భుత క్రీడా ప్రదర్శన కనబరిచి దేశానికి మంచిపేరు సాధించారని, దేశంలో అనేకమంది క్రీడాకారులకు మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనని మనమంతా నిరంతరం స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి ప్రతిరోజు కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం, వివిధ క్రీడలు ఆడాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టిసారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అవి శారీరకంగా, మానసికంగా మన ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. రాబోయే రోజులలో ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో ముందుగా జమీందారులకు, సంపన్నులకు పరుషులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని, మహిళలకు ఓటు హక్కు కోసం అనేక పోరాటాలు చేసిన అనంతరం ఆ దేశాలలో మహిళలకు, సామాన్యులకు ఓటు హక్కు లభించిందని, మన భారతదేశంలో స్వాతంత్ర్యం సాధించిన అనంతరం పురుషులతో పాటు మహిళలకు కుల మతాలు, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ఓటు హక్కు కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో పేరులేని వారు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికలలో తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కోరారు. అనంతరం చలో మైదాన్ కార్యక్రమంలో భాగంగా గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు క్రికెట్, టగ్ ఆఫ్ వార్ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులను ఉత్సహపరుస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు క్రికెట్,టగ్ క్రీడా పోటీలలో సరదాగా పాల్గొన్నారు. టగ్ ఆఫ్‌వార్ పోటీలో విజేతలుగా నిలిచిన బృందాలకు జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ.సురేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఎస్.జి.ఎఫ్.సెక్రటరీ కె.శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బాల్క ఫౌండేషన్ ఆర్థికసాయం

రామకృష్ణాపూర్, ఆగష్టు 29, (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు అమరవాదిలోనివసించే నిరుపేద కుటుంబానికి చెందిన జిలకర మనోజ్ ఇటీవల మృతి చెందగా బాల్క ఫౌండేషన్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,పట్టణ ఇన్చార్జ్ గాండ్ల సమ్మయ్య,స్థానిక కౌన్సిలర్ జిలకర మహేష్ లు పది వేల రూపాయల ఆర్థిక సహాయం మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కొడుకు చదువుకు బాల్క ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, పరమాత్మ, సురేష్, మనోహర్, పవన్, మున్న తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న కేసీఆర్

- కారు గుర్తుకు ఓటు వేద్దాం... కేసీఆర్ ను హ్యాట్రిక్ సిఎం చేద్దాం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఆగష్టు 29, (మనం న్యూస్): దేశంలో సకలవర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నఏకైక సిఎం కేసీఆర్,ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు కు సాగుతుందని రామగుండం ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం మార్కండేయకాలనీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో పాలకుర్తి మండ లం తక్కళ్ళపల్లి, బసంత్ నగర్‌కు చెందిన ముస్లిం మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం జరుగుతుందన్నారు. దేశంలోనే షాదిము భారక్ పథకం ద్వారా ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1 లక్ష రూపాయలు సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ముస్లిం పిల్లలు చదువు కోవడానికి మైనారి టీ గరుకుల పాఠశాల ఏర్పాటు చేశామని ,రంజాన్ పండుగ సందర్భంగా పెద కుటుంబాలకు రంజాన్ తోఫాలు అందిం స్తున్నామని తెలిపారు. వృద్దులకు 2 వేలు,వికలాంగులకు 4 వే ల రూపాయలిస్తూ అండగా వారు సమాజంలో గౌరవంగా జీవించేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విజయమ్మ పౌం డేషన్ ద్వారా రామగుండం నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల కాలంగా ప్రతి డివిజన్లో, ప్రతి గ్రామంలో మహిళ సాధికారత కేంద్రాలు ఏర్పాటు చేసామని, ఉచితంగా కుట్టులో శిక్షణ అందిస్తున్నమన్నారు.ముస్లింల కోసం ప్రత్యేకంగా కుట్టు మిషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశాన్ని ముస్లిం మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పథకం అందని గడపలేదనీ, కారు గుర్తు కు ఓటు చేసి హ్యాట్రిక్ సిఎం కేసీఆర్‌గా గెలిపిద్దామని పిలుపుని చ్చారు. రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేలా కృషిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్,తంగెడ అనిల్ రావు, సర్వర్, ముస్తాఫా, మహేందర్, ఫయాజ్, అతిక్, రమేష్ శనాధ్ ల,కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, కలువల సంజీవ్ కొల, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోరా జాన్సన్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 29, (మనంన్యూస్): హాకీ ప్లేయర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నగరంలోని కోరా జాన్సన్ పాఠశా లలో హ్యాండ్ బాల్, కబడ్డి, కో కో పోటీలు నిర్వహిం చారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహా చలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి ఒలింపి క్ ల్యాంప్‌ని వెలిగించి విద్యార్థులు పి.ఇ.టి దుర్గరాజు అధ్వ ర్యంలోపెరేడ్ నిర్వహించి హ్యాండ్ బాల్, కబడ్డీ, కోకో పోటీలు ని ర్వహించారు. ఈ సందర్భంగా డైరెక ర్ రాంరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరక ధృడ త్వాన్ని పెంపొందిస్తా యని గెలుపు ఓటమిలు అని కాకుండా పిల్లల్లో పోటి తత్వాన్ని పెంపొందిస్తాయని అన్ని రకాల ఆటల్లో విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వి ద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనారు. దీనితో పాటు తెలుగు భాషాదినోత్సవంను కూడా నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యా సాలు, గేయాలు,పద్యాలతో అలరించారు. పాఠశాల యాజమా న్యం ఆట పాటలతో అలరించిన విద్యార్థులను అభినం దించారు.

ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం

- రెఫరల్ కేసులపై ఫాలోఅప్ తప్పనిసరిగా..
- మహిళలకు వైద్య సేవలతోపాటు ఫౌష్టికాహారంపై అవగాహన
- గ్రంథాలయాలలో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, ఆగష్టు 29, (మనం ప్రతినిధి): ఆరోగ్య మహిళా కేంద్రాలలో పరీక్షలు చేసుకున్న తదుపరి చికిత్స నిమిత్తం రిఫర్ చేసిన కేసులపై ఫాలోఆఫ్ తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. పెద్దపల్లిలోని చీకురాయి రోడ్డు వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మార్చి 8నుండి ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాన్ని నిర్వహించామని, ఇప్పటి వరకు 1800మహిళలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రం ద్వారా పరీక్షలు నిర్వహించుకున్న మహిళలకు గ్రూప్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనీమియా క్యాల్షియం, విటమిన్ బి12 లోటు ఉన్న మహిళలకు వైద్యసేవలతో పాటు వారు స్వీకరించాల్సిన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని, పౌష్టికాహార ప్రాముఖ్యతపై కౌన్సిలింగ్ నిర్వహించాలని, ఆహారపు డైట్ సూచించాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ రెగ్యులర్‌గా వచ్చే ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు స్థానిక జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పరిశీలించారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని వసతులు, పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన ఇతర ఏర్పాట్లు, పోటీ పరీక్షల నిమిత్తం కావాల్సిన పుస్తకాలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, వెంటనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్‌పేర్కొన్నారు. ఈపర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. కృపాబాయి, పి.ఓ.ఎన్.సి. ఇంచార్జీ మధూకర్‌రెడ్డి, వైద్యాధికారి డా. స్వప్న, ఏ.ఎన్.ఎం.లు, ఆశాలు, డాటా ఎంట్రీ ఆఫరేటర్‌లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- మేము మీకు ఎల్లప్పుడూ రక్షా....మీ భద్రత, ఆనందం, శ్రేయస్సు మా బాధ్యత
- తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
- డీసీపీ వైభవ్ గైక్వాడ్

గోదావరిఖని, ఆగష్టు 29, (మనం న్యూస్): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో స్థానిక కళాశాలల విద్యార్థులకు షీటీమ్స్,సైబర్ క్రైమ్,డయల్ 100, ట్రాఫిక్ రూల్స్,ఉమెన్ సేఫ్టీ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక ప్రకారం ముందు కెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడిపైకి రావాలన్నారు. విద్యార్థులు ఏదైనా ప్రమాద, అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని సూచించారు. కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100కు గానీ, రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 63039 23700 కు కాల్ చేయాలన్నారు. షీ టీమ్ పోలీసులు ప్రజలు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా చూస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో గుర్తుతెలియని వారితో చాటింగ్ చేయవద్దని, ఇతరులు పెట్టే మెస్సేజ్లకు స్పందించవద్దని సూచించారు. ఆన్ లైన్ వేధింపులు, బ్లాక్ మెయిల్ చేయడంవంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి, అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం బాలికలు డీసీపీ,ఏసీపీ లకు,సీఐలకు,ఎస్ఐలకు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ప్రసాద్ రావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రహీం పాషా, పెద్దపల్లి షీ టీం ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు స్వామి, సమ్మయ్య, సుగుణాకర్, శరణ్య, సౌజన్య, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

తిమ్మాపూర్, ఆగస్టు 29, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామ్ హను మాన్ నగర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన దాదాపు 100 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్ లు నూతనంగా చేరిన కార్యకర్తలకు పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మానకొండూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ కాలం వెళ్లదీసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కవ్వంపల్లి సత్యనారాయణ ను భారీ మెజార్టీతో గెలి పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుద్దగోని లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డి గాని రాజు, మొగిలిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు జొన్న గడ్డల లింగయ్య, జూ గుండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు బండి పెల్లి బాలయ్య, పాశం నిరంజన్ రెడ్డి, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గం ఎన్నిక

రామ్ హనుమాన్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖనూతన కార్యవరాన్ని ఎన్నుకున్నారు. నూతన గ్రామ అధ్యక్షునిగా వడ్లకొండ తిరుపతి, ఉపాధ్యక్షునిగా పేసుక మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పల్లె కనకారెడ్డి, కార్యదర్శిగా కనకం రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బత్తిని రఘురాం, బీసీ సెల్ అధ్యక్షునిగా అల్లెపు వెంకటస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఉప్పులేటి ప్రవీణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా నందాల రాములు ఎన్నుకోబడ్డారు.

ఎమ్మెల్యే రసమయిని కలిసిన ఆశా కార్యకర్తలు

- బొట్టుపెట్టి, రాఖీ కట్టిన ఆశా కార్యకర్తలు

తిమ్మాపూర్, ఆగస్టు 29, (మనం న్యూస్): మానకొండూర్ ఎ మ్మెల్యే రసమయి బాలకిషన్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశకార్యకర్తలు తమ సమస్యలు పరిష్కారం చేయాలని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆశ కార్యకర్తలు ఎమ్మె ల్యే రసమయి బాలకిషన్ కు బొట్టు పెట్టి, రాఖీ కట్టారు. ఈ సందర్భంగా రసమయి ఆశ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడ బిడ్డలు అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆశకార్యకర్తలకు రూ.9750 వేత నాలు ఇస్తూ ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు.ఆశకార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగు తుందని, ఇల్లులేని ఆశకార్యకర్తలకు గృహాలక్ష్మి ద్వారా రూ.3లక్షల సాయం అందిస్తాం భ రోసా కల్పించారు.

వసంత్ వ్యాలీ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 29, (మనంన్యూస్): హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏ స్వరూప బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో సంతోషం గా ఉండాలని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనందరం దేశానికి రక్షా అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సోదరభావంతో నడుచుకు న్నప్పుడే మమతాను రాగాలు ప్రేమతో వర్ధిల్లుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ఎస్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపా.ధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం, పండ్ల పంపిణీ

కొత్తపల్లి, ఆగస్టు 29, (మనం న్యూస్): శ్రీ సప్తగిరి లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ శ్రీరామోజు సత్యనారాయణ అరుణల కుమారు డు నాగార్జున, కోడలు అపూర్వ సాయి పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం రోజున హౌజింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాద వృద్దుల ఆశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో శ్రీ సప్తగిరి లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గడప కోటేష్ కుమా ర్, లయన్ కనపర్తి రమేష్, లయన్ కడారి అయిలన్న, లయన్ కట్ట రామ బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం

- రాష్ట్ర రైతాంగ వికాస సోపానానికి దర్పణం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూర్, ఆగస్టు 29. (మనం న్యూస్): పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రాష్ట్ర పామాయిల్ సాగు రైతాంగానికి మహర్దశ సంతరించుకోనున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు మండలంలోని పోలేపల్లి గ్రామంలో 2 కోట్ల రూపాయలతో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసి, హరిపిరాలలోని ఆయిల్ ఫామ్ నర్సరీ లో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. తొర్రూర్ డివిజన్లోని గోపలగిరి చర్లపాలెం హరిపిరాల కూడలిలో 45 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ కి ఆయిల్ ఫెడ్ సంస్థ చైర్మన్, ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపన చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పైసల ఉత్పత్తి చేసే అధిక దిగుబడి లాభదాయక పంటగా పామాయిల్ సాగు విస్తరిస్తుందని, శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉంటుందని, 85ఎకరాల స్థలంలో నర్సరీని ఫ్యాక్టరీని నిర్మించుకోవడం ప్రాంత రైతులకు శుభప్రదమని, రవాణా చార్జీలతో సహా వ్యవసాయ క్షేత్రం నుండి ఫ్యాక్టరీ వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని, ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఉంటుందని, ఇతరులకు 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు.3 సంవత్సరాలలో పంట చేతికి వస్తుందని, జిల్లాలో 7000 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటినప్పటికీ, 8 మొక్కలు 12వేల ఎకరాలకు సరిపడేవి హరిపిరాల నర్సరీలో ఉన్నాయని, 70.25% రికవరీ రైతు వాట వర్తిస్తుందని,51 వేల రూపాయల రాయిని అందిస్తుందని,30 ఎకరాలలో జిల్లాలో సాగు చేయడాని అనుకూలంగా ఉందని, తేమ శాతం ఉంటే సరిపోతుందని, 1 ఎకరానికి 6 టన్నుల వరకు బంట్స్ వస్తున్నాయని, 1టన్నుకు 14 వేల నుండి 16 రూపాయలు పలుకుతుందని, కరోనా సమయంలో 26 వేలకు పైచిలుకు టన్నుకు వచ్చాయని, పంచ భూతాలు ప్రకృతి ఉంచకపోయినప్పటికీ రైతులను వ్యవసాయ రంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, నోటిఫైడ్ ఏరియాగా గుర్తిస్తూ టీఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థను ఫ్యాక్టరీ జోన్ గా కేటాయించడం జరిగిందని, ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలు, నియోజకవర్గాలు పంటను ఈ ఫ్యాక్టరీకి తరలించే అవకాశం ఉందని 1000కి పైగా ఇందులో ఉద్యోగ అవకాశాలు భూమి కోల్పోయిన వారికి అందజేయాలనే సంకల్పంతో ఉన్నామని, 70 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయినవని ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించనున్నట్లు, రాష్ట్రంలో 4 మాత్రమే ప్రభుత్వ ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని ఈ ప్రాంతంలో నిర్మించుకోవడం అభివృద్ధికి సూచికని మంత్రి తెలిపారు.రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక రాష్ట్ర అది మన ముఖ్యమంత్రి అని రైతుబంధుతో ప్రతి సంవత్సరానికి 10,000 రూపాయలు ఎదురు పెట్టుబడి సహాయం అందిస్తూ, 75 వేల కోట్లు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో వెయ్యనైనదని, 24 గంటల నాణ్యమైన కరెంటును అందిస్తున్నారని 5ఏ్క 1 మోటారుకు1లక్ష10 వేల రూపాయలు సంవత్సరానికి ఎల్క్ట్రిషియన్ బోర్డుకు చెల్లిస్తున్నారని,10 కోట్ల రూపాయలు ఇప్పటికీ చెల్లించిన అయిందని, రైతు బీమాతో కుటుంబ పెద్దలు కోల్పోయిన ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు బీమా వర్తింప చేయడం జరుగుతుందని, లక్ష మేరకు పంట రుణమాఫీ చేస్తూ మాట నిలుపుకున్నారని, కెసిఆర్‌ను కాపాడుకుంటేనే ప్రతి కుటుంబానికి లాభం చేకూరునని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యానించారు.జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు సంక్షేమ పథకాలపై ఆలపించిన గీతాలు ఎంతో అలరించాయని, కళాకారులను అభినందిస్తూ పిఆర్‌సి వర్తింపజేసిన కెసిఆర్ ప్రభుత్వానికి నిబద్ధతతో పనిచేయాలని టిఎస్ఎస్ కళాకారులు ఏర్పాటు చేసిన చిత్రపటానికి మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు పాలాభిషేకం చేయనైనది.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫిట్ సంస్థ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఆయిల్ ఫెడ్ సురేందర్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె శశాంక, డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ డీఏవో చత్రునాయక్, ఎంపీపీలు చిన్న అంజయ్య, ఈదురి రాజేశ్వరి, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రామ సహాయం కిషోర్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పాలకుర్తి అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ తొర్రూరు మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి

తొర్రూర్, ఆగస్టు 29. (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని తొర్రూరు కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టీక్యాతండా, దుబ్బ తండా సోమారం, గ్రామాలలో గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుబ్బ తండా గ్రామ అధ్యక్షుడిగా బాదావత్ లింబ, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ వరుణ్ టీక్యా తండా అధ్యక్షుడిగా జాటోత్ సురేష్, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ ప్రవీణ్ సోమరం గ్రామ అధ్యక్షుడిగా కక్కర్ల సహదేవ్ ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జక్కుల రామిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు కమిటీ అందరూ పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సోమరం గ్రామం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కుందూరు విద్యాకర్ రెడ్డి కోఆర్డినేటర్లు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, జా టోత్ రవి నాయక్, మేకల కుమార్, కాందాడి అశోక్ రెడ్డి, నల్లపు రాజు, ఉష, సుంచు సంతోష్, బచ్చలి లక్ష్మణ్, లాక్య నాయక్, రాయి పెల్లి రాజు, మొగుళ్ళ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

రెండో విడత గొర్రెల పంపిణీ

- వైద్య ఖర్చులకు గాను రెండున్నర లక్షల విలువైన ఎల్ఓసిని అందించిన ఎంఎల్ఏ

కేసముద్రం, ఆగస్టు 29. (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం రోజున తాళ్లపూసపల్లి గ్రామంలో ఎంఎల్ఏ శంకర్‌నాయక్ ప్రారంభించారు. యాదవ, కురుమ లబ్ధిదారులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటదన్నారు. వీటిని వినియోగించుకొని ఆర్థికంగా ముందుకు పోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా గొర్లను అమ్మకం కానీ రీసైక్లింగ్ గాని చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 18 యూనిట్లు మంజూరయ్యాయని, ఒక్కొక్క యూనిట్ విలువ 20 గొర్రెలు ఒక పొట్టేలు వీటికి గాను రూపాయలు1,75,000 ఉంటుందని తెలిపారు. ఇందులో ప్రభుత్వం 1,31250 రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. లబ్ధిదారుల వాటాగా 43750 రూపాయలు డీడీలు ప్రభుత్వానికి చెల్లించాలి. కార్యక్రమంలో సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి, జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, డైరెక్టర్ గొండ్ల యాదగిరి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, కామటం శ్రీనివాస్, సంఘం నాయకులు బండి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

వైద్య వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సుధాకర్ రావు

- అనుభవంగల వైద్యుడికి 'ఆరోగ్య శ్రీ' బాధ్యతలు
- మాజీ మంత్రి కుమారునికి అరుదైన గౌరవం
- ఆపదలో నేనున్నా, అంటూ ఆదుకునే ప్రజా వైద్యుడు,
- ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్. నెమరుగొమ్ముల సుధాకర్ రావు

పెద్దవంగర, ఆగస్టు 29, (మనం న్యూస్): యావత్తు తెలంగాణ సమాజంలో ప్రజారోగ్య విషయంలో వైద్య వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అని చెప్పవచ్చు, ఈయన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి స్వర్గీయ నెమరుగొమ్ముల యతిరాజారావు కుమారుడిగా, మాజీ ఎమ్మెల్యేగా, ప్రముఖమైన వైద్యుడిగా రాష్ట్ర ప్రజలకు సుపరిచితుడు, ఈయన ప్రజారోగ్య విషయంలో పేద బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న వైద్య సేవకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ గా సీఎం కేసీఆర్ బాధ్యతలు చూస్తుండగా, కానీ ఇప్పుడు సుదీర్ఘకాలం ప్రజల ఆరోగ్యం విషయంలో ఎనలేని సేవలు అందిస్తున్న ప్రముఖ ప్రఖ్యాత వైద్యుడు కార్డియాలజి స్పెషలిస్ట్ డాక్టర్ సుధాకర్ రావు (ఎండి డియం) గారికి ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ బాధ్యతలను అప్పజెప్పడం ఎంతో గర్వించదగిన విషయమని ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు,అందరికీ ఆరోగ్యం ఆపదలో నేనున్నా, రాష్ట్రంలో వైద్యశాస్త్రానికే పాఠాలు నేర్పిన ఏకైక వైద్యుడు ఎవరైనా ఉన్నారా అంటే అది ఒకే ఒక్క వ్యక్తి నెమరుగొమ్ముల సుధాకర్ రావు అని నొక్కి వక్కాణించవచ్చు, వైద్య వృత్తిలో దాదాపు 45 సంవత్సరాలుగా ప్రజలకు వైద్యారోగ్య విషయంలో ఎనలేని సేవలను అందిస్తూ ప్రజల మనసును గెలుచుకున్న ఏకైక వైద్యుడు సుధాకర్ రావు అని చెప్పవచ్చు, ఒక్క తెలంగాణలోనే కాకుండా యావత్తు దేశంలోనే నెంబర్ వన్ వైద్యుడిగా పేరు ప్రఖ్యాతలు గావించారు, రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులను, రివార్డులను సొంతం చేసుకున్న ఏకైక వైద్యుడు సుధాకర్ రావు అని చెప్పవచ్చు, ఎన్నో సంవత్సరాలుగా హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలో 'ఐడియా క్లినిక్' ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తూ ప్రజా వైద్యుదిగా నిలిచాడు, మాజీ ముఖ్యమంత్రులు అయిన స్వర్గీయ ఎన్టీఆర్, జనార్దన్, చెన్నారెడ్డి లతోపాటు మరెందరో మహా మహులకు పర్సనల్ మరియు ఫ్యామిలీ డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తూ అనుభవమే తన ఆయుధంగా మలుచుకుని గొప్ప వైద్యుడిగా చరిత్రలో నిలిచిపోయాడు, వడ్డేకొత్తపల్లి గ్రామ ప్రజలకే కాకుండా, పాలకుర్తి నియోజకవర్గంతో పాటు యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఆయురారోగ్యాలను అందిస్తారని ఆశిద్దాం.

దళిత బంధు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

మరిపెడ, ఆగస్టు 29. (మనం న్యూస్) : దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మహత్తర పథకం దళిత బంధు అని, లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి, వీరారం, బీర్రాజ్ పల్లి, అబ్బాయిపాలెం, యల్లంపేట గ్రామాల్లో దళిత బంధు యూనిట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తోందన్నారు. వెనుకబడిన వారి అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే దళితులకు దళిత బంధు ప్రకటించారని, ఈ పథకం ద్వారా సమాజంలో వారు కూడా ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన దళితులను ఎంపిక చేసి వారికి సరైన మార్గనిర్దేశకాలు ఇస్తూ వారిని వ్యాపార రంగంలో రాణించేలా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. లబ్దిదారులు వారికి అనువైన లాభదాయకమైన యూనిట్ ను ఎంపిక చేసుకుని దానికనుగు ణంగా అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు సాగాల న్నారు. తద్వారా రాబోయే కాలంలో సమాజంలో వారికి సరైన గౌరవం లభిస్తుందన్నారు. ఆయా సమావేశాల్లో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంక న్న, బీఆర్ ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, ఉల్లేపల్లి సర్పంచ్ చిర్రబో యిన ప్రభాకర్, గిరిపురం సర్పంచ్ పెద్దబోయిన జనార్ధన్, ఉల్లేపల్లి ఉపసర్పంచ్ గుండా సునీత వీరన్న, చలమల శ్రీనివాస్ రెడ్డి, వంకాయలపాటి తిరు మల రావు, కుడితెట్టి వెంకటమల్లు, నవిల వెంకన్న, ఉల్లోజు జానయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల కోసం ఏడాది 108 కోట్లు ఖర్చు

- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్, ఆగస్టు 29. (మనం న్యూస్): రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో విద్యుత్ సబ్సిడీ క్రింద సంవత్సరానికి 108 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మంగళవారం తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామం వద్ద 1.99 కోట్లతో నిర్మించ తలపెట్టిన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సబ్ స్టేషన్ పరిధి కింద ఉన్న పతేపూర్ బ్రాహ్మణ కొత్తపల్లి పోలేపల్లి మార్టూరు గ్రామాలలో వోల్టేజ్ ఇబ్బందులు తొలుగుతాయని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక సంవత్సరానికి విద్యుత్ బిల్లుల కింద 108 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఒక్క పోలేపల్లిలోనే కోటి రూపాయలు బిల్లుల రూపంలో చెల్లిస్తున్నామన్నారు. విద్యుత్తు భారం ప్రజలపై మోపకూడదన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా ఇంటింటికి తాగునీరు అందివ్వాలని ఉద్దేశంతో 1.50 కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్నట్లు తెలియజేశారు. పోలేపల్లి నుండి మడుపల్లి వరకు 4.56 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామని సెంట్రల్ లైటింగ్ కు మూడు కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో ఐదు లక్షలతో కమ్యూనిటీ హాలు అదేవిధంగా రజకులకు ఐదు లక్షలు, ఖబరస్థాన్‌కు మూడు లక్షలు, సాహెబ్ గుడికి మూడు లక్షలు కేటాయించడం జరిగిందన్నారు రైతు బంధు కింద 5.50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నేను కూడా రైతాంగం నుండి వచ్చిన వాడినని, రైతుల గోస కళ్ళారా చూశాను అన్నారు. అందుకే ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ ప్రాంతంలో సబ్స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు జడ్పిటిసి మంగళ పెల్లి శ్రీనివాస్ ఎంపిపి తూర్పాటి అంజయ్య పిఎసిఎస్ చైర్మన్ కాకినాడ హరిప్రసాద్ గ్రామ సర్పంచ్ యాకయ్య వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డికో ఆప్షన్ నెంబర్ ఎస్కే అంకుష్ రైతు సమన్వయ సమితి సభ్యులు కిషోర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారి నరేష్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలి

- పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య

గార్ల, ఆగస్టు 29. (మనం న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు అనారోగ్యానికి గురవుతు ఉన్నారని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య అన్నారు. మంగళవారంనాడు గార్ల మండలంలో పివైఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ చింత రమేష్‌కి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ ఆస్పత్రిలోని సదుపాయాలను అకాల వర్షాల వల్ల వ్యాపిస్తున్నటువంటి సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా మెడిసిన్ అందించాలని 30 పడకలుగా ఉన్నటువంటి ఆసుపత్రిని 100 పడకలుగా చేయాలని మంచినీటి సరఫరా అందించాలి కోరారు. రోజుకు చాలా మంది గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వస్తున్నందున మహిళా గైనకాలజిస్ట్ డాక్టర్‌ను ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఇర్రిరవి, జిల్లా ఉపాధ్యక్షులు గౌనీ భద్రయ్య, మద్దివంచ సర్పంచ్ బాబురావు, పి.డి.ఎస్.యు మండల కార్యదర్శి మహేష్ కుమార్, విజయ్, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ డ్రైవ్

మరిపెడ, ఆగస్టు 29. (మనం న్యూస్): మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఈ 28న ప్రారంభమైం దని సెప్టెంబర్ 4వ తేదీన ముగుస్తుందని కళశాల ప్రిన్సిపాల్ ఆర్ ప్రేమలత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున దోస్త్ ద్వారా విద్యార్థుల రిజిస్ట్రేషన్ చేసుకొని కళాశాలలో చేరాలని తెలిపారు. బీఏ తెలుగు మీడియంలో 49, బీఏ ఆంగ్ల మాధ్యమంలో 43, బికాం కం ప్యూటర్స్‌లో 37, బీఎస్సీ బీజడ్సీలో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

మరిపెడ, ఆగస్టు 29. (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్లర్ల గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరానికి భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, కల్లు గీతకార్మికులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీఎస్సీ ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు లేబర్‌కు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిత్తలూరు అనూష వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ కాగితపు రాంబాబు, కేవీపీఎస్ జిల్లా నాయకులు మల్లెపంగు విజయ్, గోపి రమేష్, గ్రామ అధ్యక్షుడు గోపి మధుసూదన్, కార్యదర్శి వడ్లకొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ కర్తవ్యం

- ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

మహబూబాబాద్, ఆగస్టు 29. (మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారమే టిఆర్ఎస్ కర్తవ్యంఅని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని 15, 16 వార్డు గిరిప్రసాద్ నగర్ కాలనీల్లో సంబంధిత అధికారులతో కలిసి ఎంఎల్ఏ పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మేజర్ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి వాటి సరిపడా నిధులు ఇచ్చి సుందరీ కారణగా పనులు చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ సీఎం కేసీఆర్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్,మార్నేని వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, ఏఈ సురేష్, గోగుల రాజు, డొలాగర్ శంకర్, శివకుమార్ గారు, జన్ను మహేందర్, తదితరులు ఉన్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు
- కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లిన ముంపు బాధితులు
- న్యాయం చేస్తానన్న కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29, (మనం ప్రతినిధి): ముంపు ప్రాంతాల ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ, చర్ల మండలం గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలైన గుంపున గూడెం కేశవాపురం కొత్తపల్లి ఆనంద కాలనీ లింగాపురం గ్రామాల ప్రజలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి మంగళవారం తరలి వచ్చారు. గోదావరి వచ్చిన ప్రతి సంవత్సరం అనేక సందర్భాలలో ముంపు బాధితులు అందరికీ ఎత్తైన ప్రదేశాలలో ఇంటి స్థలాలు నిర్మిస్తామని ప్రభుత్వం అధికారులు హామీలు ఇచ్చారు కాని, ఇచ్చిన హామీలను అమలు చేయని కారణంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి సుమారు 300 మంది తరలి వచ్చారు. ప్రదర్శన నిర్వహించిన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా వరద ముంపు బాధితులకు ఎత్తైన ప్రదేశాలలో ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇండ్లు నిర్మిస్తామని ప్రభుత్వం అధికారులు ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని ప్రస్తుతం చర్ల మండల కేంద్రంలో ఉన్న 117 సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో పై గ్రామాలకు చెందిన ప్రజలు చిన్నచిన్న తుప్పలు తొలగించి నిండు నిర్మాణం చేసుకున్నామని, ఆ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి సర్వే చేసి వరద ముంపుకు గురవుతున్న వాస్తవ బాధితులకు ప్రతి కుటుంబానికి 5 సెంట్లు చొప్పున ఇంటి స్థలము కేటాయించి గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరు చేసి, బిల్లలు మంజూరు చేయాలని బాధితుల తరపున కోరారు. ఈ సందర్భంగా స్పందించిన కలెక్టర్ అధికారులతో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పొడుపుగంట సమ్మక్క ఆధ్వర్యంలో జరిగిన సభలో వరద ముంపు బాధితుల గ్రామ ప్రజలను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ,చర్ల మండల కేంద్రంలో ఇప్పటికే నివాసం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ స్థలంలో ఉంటున్న పేదలందరికీ ప్రభుత్వం సర్వే చేసి స్థలాలు కేటాయించాలని మహాలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి పేదలకు నిరాశ మిగులుతుందని ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు పేదలకు న్యాయం జరగకపోతే వారి తరపున సిపిఎం పోరాడుతుందని తెలిపారు ఇంటి స్థలాలు లేక వరదలు వచ్చిన ప్రతి సందర్భంలో పేదల ఇబ్బందులకు గురవుతున్నారని ఇందులో ప్రధానంగా గిరిజనులు దళితులు బలహీన వర్గాలకు చెందిన పేదలు ఉన్నారని వారందరికీన్యాయం చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్,సిపిఎం మండల నాయకులు మచ్చా రామారావు, పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలా జీ, శ్యామల వెంకట్, పూనెం సత్యనారాయణ, కుర్సం రాంబాబు, గుద్దేటి రాణి, ఇసంపల్లి భద్రకేళి, గోపమ్మ, పాల్గొన్నారు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ రైతుసంఘం ఏర్పాటు

ఖమ్మం, ఆగష్టు 29, (మనం న్యూస్) : ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా అనుబంధంగా' ఆమ్ ఆద్మీ రైతు సంఘం 'ఏర్పాటు జరిగింది. మంగళవారం ఖమ్మం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని ఆఫ్ జిల్లా కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతునాయకులుఆఫ్ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు అధ్యక్షత నజరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కీలక రాజకీయ శక్తిగా ఎదుగుతున్న నేపథ్యంలో రైతుసంఘం ఏర్పాటు చేయడం చారిత్రక కర్తవ్యంగా బావించాలన్నారు.ప్రపంచంలో రైతునేత ముఖ్యమైన పొరుడిగా బావించేరోజు ఎంతో దూరంలో లేదనిఅన్నారు. ఆహార సంక్షోభం పొంచివున్న దేశంలో మట్టిని నమ్ముకున్న మనరైతులగౌరవం పెరుగుతుందని అన్నారు.రియల్ ఎస్టేట్ నియంత్రణ చేసి పంటభూములు రక్షించుకోవాలసిన అవుసరం ఉందన్నారు.రైతాంగం ఎదుర్కొంటున్న పంటలకు గిట్టుబాటు ధర, నకిలీ ఎరువు, విత్తనాలు,ధరణి సమస్యలు, రైతు సబ్సిడీలు, కౌలురైతు సమస్య, పోడురైతు సమస్య ధాన్యం కొనుగోలులో మోసాలు తదితర సమస్యలపై సంఘం కార్యక్రమాలు రూపకల్పన చేసుకోవాలని కోరారు.ఎంతో అనుభవం ఉన్న రైతునాయకులుతో రైతు సంఘం రూపకల్పన చేశామని ఆయన తెలిపారు.రైతుల పంటనష్టం కట్టిచ్చే ఏకైక పార్టీ ఆమ్‌ఆద్మీపార్టీమాత్రమేనని, కేజ్రీవాల్ రూపొందించిన ఈ విధానం జాతీయ పార్టీగా అదికారం లోనికి వస్తే అన్నిరాష్ట్రాలలో అమలు జరుపుతామని అన్నారు.

ఆమ్ ఆద్మీ రైతు సంఘం తొలికార్యవర్గం:

ఆమ్‌ఆద్మీ రైతుసంఘం తెలంగాణా అధ్యక్షుడుగా యంపల్ల పురుషోత్తమ రెడ్డి (నల్గొండ), ప్రదాన కార్యదర్శిగా స్వర్ణ సుబ్బారావు (ఖమ్మం), ఉపాధ్యక్షుడిగా కే.రాజు(మహాభూబ్ నగర్), సహాయకార్యదర్శిగా కే. గోపాలరావు (భద్రాద్రి -కొత్తగూడెంజిల్లా), కోశాధికారిగా బాణోత్ మోహన్(వరంగల్ జిల్లా)లు ఎన్నికయ్యారు.

పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి

పూర్తిస్థాయిలో రైతులకు లక్షరూపాయలు రుణమాఫీ చేయాలని, వ్యవసాయ పరమైన ఏరుణాలు ఉన్నా పంట రుణాలుగా మార్చిమార్చి గా యాల్సి,పంటలకవసరమైన రసాయనిక ఎరువులు కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా ఉచితంగా సరఫరా చేయాలని, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై అందించాలని, ధాన్యం కొనుగోలుపై దళారివ్యవస్థ జోక్యం అరికట్టాలని తీర్మానం చేశారు.రైతు దాన్యం స్వయంగా అమ్ముకోవడానికి బియ్యం దుకాణాలు తెరిచి,నిల్వాసౌకర్యం కల్పించాలని సమావేశం తీర్మానించింది.

వరద బాధితులకు గృహ వినియోగ వస్తువుల పంపిణీ

- మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ఆగస్టు 29, (మనం బ్యూరో) : స్థానిక నయాబజార్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మున్నేరు వరద బాధితులకు ఐటీసీ వారి సహకారంతో గృహ వినియోగ వస్తువుల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, బాధితులకు వస్తువులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మునుపెన్నడూ చూడని వరదలు మనం చూశామని, రాత్రికి రాత్రి వరద తీవ్రత ప్రమాద స్థాయికి చేరుకుందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఒక్క ప్రాణ నష్టం జరగలేదని, పాలేరు నియోజకవర్గంలో దురదృష్టవశాత్తు అతని స్వయంకృతాపరాదం వల్లే ఒక్క ప్రాణం కోల్పోయామన్నారు. వరద ముంపులో చిక్కుకున్న వారికి బొట్ల ద్వారా కాపాడాలని కష్టపడినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ఖమ్మంకు తీసుకొచ్చి నిర్విరామంగా కృషి చేసి అర్ధరాత్రి 3 గంటల వరకు శ్రమించి ప్రతి ఒక్కరినీ కాపాడడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, మంచి భోజనంతో పాటు అన్ని వసతులు కల్పించామన్నారు. మరుసటి రోజు ముంపు ప్రాంతాల్లో మురుగు, చెత్త తొలగించి మున్సిపల్ శాఖ అధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ముంపు బాధిత కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు పంపిణి చేశామని మంత్రి అన్నారు. అనంతరం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మున్నేరు సమస్యను వివరించగా కేసీఆర్ రూ.150 కోట్లు మంజూరు చేశారని ఆయన తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం వేగంగా ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయన్నారు. అతి త్వరలో ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం రూ.777 కోట్లుతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, రూ.30 కోట్లతో పద్మావతి నగర్ రంగనాయకుల గుట్ట, ప్రకాష్ నగర్‌ల వద్ద మరో మూడు చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మరో నూతన బ్రిడ్జి నిర్మాణం రూ.180 కోట్లతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పేదల పరిస్థితి వివరించగా తక్షణమే స్పందించి వరద ముంపు బాధితుల కోసం రూ. 1 కోటితో గృహ వినియోగ వస్తువులు అందజేసినందుకు ఐటీసీ కంపెనీ సిఇఒ కులకర్ణికి మంత్రి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. దీనితో పాటు మున్నేరు ముంపు బాధితులకు రూ. 1.50 కోట్ల నగదు పంపిణీకి ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ముంపు బాధితుల మరింత ఆదుకోవాలనే సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డిని సహకారం కోరగా అడిగిన వెంటనే రూ. కోటి, నా కోడలు అపర్ణ తన తాత కంపెనీ నుండి రూ. 50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లను జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు నగదును బదలాయించినట్లు, ఆయా నగదును వరద ముంపులో గృహాలు దెబ్బతిన్న వారికి నగదు రూపంలో చెక్కులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మున్నేరు వరదల్లో నష్టపోయిన బాధితులు 2461 మందికి ఐటీసీ సహకారంతో గృహోపకరణాలు అందజేస్తున్నట్లు అన్నారు. విపత్తులో రెవిన్యూ, పోలీస్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది చక్కగా సహాయక చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఐటీసీ పరిపాలన అధికారి చెంగల రావు, కార్పొరేటర్‌లు కమర్తపు మురళి, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, కన్నం వైష్ణవి ప్రసన్న, తోట గోవిందమ్మ రామారావు, దండా జ్యోతి రెడ్డి, నాయకులు ఆర్జేసి కృష్ణ, పగడాల నాగరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు తక్షణం చేపట్టాలి

భద్రాచలం ,ఆగస్టు 29, (మనం న్యూస్): దుమ్ముగూడెం మండలంలో రహదారుల వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం ఆర్అండ్బి అధికారులు తక్షణమే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కనుబుద్ది దేవా డిమాండ్ చేశారు. మంగళవారం పెద్ద నల్లబల్లి గ్రామంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడాతు నిత్యం రద్దీగా ఉండే పర్ణశాల రహదారి మార్గంలో ఇసుక లారీలను అనుమతించకుండా చూడాలని, ఇసుక లారీల కారణంగానే రహదారులు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. మండలంలోని నరసాపురం, తూరుబాక, ములకపాడు ప్రాంతాలలో రహదారులు ధ్వంసమై ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అన్నారు. రహదారులు కొద్దిమేర ధ్వంసం అయినప్పుడే అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఉంటే నరసాపురం గ్రామంలో ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఓ విద్యార్థి వికలాంగుడు అవ్వాల్సిన పరిస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేకల నరేంద్ర,నాని, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా నామ ముత్తయ్య ట్రస్ట్

- ట్రస్ట్ సేవలు అభినందనీయం
- పాతర్లపాడు స్టేజీలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ
- రైతు బంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వేంకటేశ్వరరావు

తిరుమలాయపాలెం, ఆగస్టు 29, (మనం న్యూస్) : ఎంపీ నామ నాగేశ్వరరావు నాయకత్వంలో నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజీలో మంగళవారం నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో మండలంలోని జల్లేపల్లి, పాతర్లపాడు, సుబ్లేడు,బంగ్లా ఆటో అడ్డాలకు సంబంధించి 20 గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు పేదలకు చేదోడు వాదోడుగా ఉంటూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ భ్యున్నతికి కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాశబోయిన వీరన్న , ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీధర్గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పాతర్లపాడు , జల్లేపల్లి, జోగులపాడు, సుబ్లేడు గ్రామ శాఖ అధ్యక్షులు జడల నగేశ్, దివ్వెల శ్రీనివాస్, యాసా యాదగిరి, పోలెపొంగు రామచంద్రు, సర్పంచ్లు బోడామంచా నాయక్(చంద్రుతండ), బాణోత్ రంగా (గోల్తండ), ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చందు, పార్టీ మండల నాయకులు వనవాసం వెంకటరెడ్డి, వశపొంగు మల్లయ్య, షేక్ జానీబాబా, షేక్ సలీం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లారపు శ్రీధర్గౌడ్, కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాస్, మద్దెల రమేశ్, ఎం. ఆనందరావు, పోట్ల ఉపేందర్, రాంబాబుతో పాటు తిమ్మిడి వెంకటేశ్వర్లు, స్థానిక పార్టీ కార్యకర్తలు రాందాస్, వెంకట్, రాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

45 ఏళ్లుగా కాంగ్రెస్‌లో మాదిగలకు అన్యాయం

- రాష్ట్రంలో మాదిగలకు 15 సీట్లు కేటాయించాలి
- తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక కన్వీనర్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్

ఖమ్మం , ఆగస్టు 29, (మనం న్యూస్): 45 ఏళ్లుగా ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌లో మాదిగలకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక కన్వీనర్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 12 శాతం, ఖమ్మం జిల్లాలో దళితుల్లో 75 శాతం మంది ఉన్నారన్నారు. అయిననూ 25 శాతం ఉన్న మాలలకు సత్తుపల్లి, జిల్లాలో వెయ్యి ఓట్లు కూడా లేని మాల దాసరి వారికి మధిర సీటును కేటాయించడం వల్ల జిల్లాలో మాదిగలకు అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో మాదిగలు గెలుపోటములను ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్నారన్నారు. అయినా గత 45 ఏళ్లుగా మాదిగలకు జిల్లాలో సీటు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా జనాభా దామాషా ప్రకారం రెండు సీట్లను మాదిగలకు కేటాయించాలన్నారు. మధిరలో మాదిగలు 50 వేలు, సత్తుపల్లిలో 45 వేల మంది ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే మాదిగలు అత్యధిక శాతం ఉన్న నియోజకవర్గం మధిర అని తెలిపారు. అటువంటి చోట మాదిగ సామాజిక వర్గానికి సీటు కేటాయించకపోవడం మాదిగల ఆత్మగౌరవాన్నీ కించపరిచినట్లుగా ఉందన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో పొందుపరిచి నట్లుగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 15 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోరాట వేదిక సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

- వైరా ఏడిఏ వి.బాబురావు

ఏన్కూరు, ఆగస్ట్ 29, (మనం న్యూస్): మండలంలో రైతులు పత్తి, మిర్చి, వరి పంటల సాగు చేస్తున్నందున వారికి కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు వి.బాబురావు సూచించారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా, నానో యూరియా వినియోగించే పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సొసైటీ, ఆగ్రో రైతు సేవ కేంద్రాల్లో యూరియా నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. పత్తి, వరి సాగులో రైతులకు చేతిలో ఉండవలసిన క్రాప్ దర్పణం యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావు, డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, ఏఈఓ అశోక్, దేవిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

- సత్తుపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్

కల్లూరు టౌన్, ఆగస్ట్ 29, (మనం న్యూస్): గడప గడపకూ కాంగ్రెస్ మ్యానిఫెస్టో కార్యక్రమంలో బాగంగా కల్లూరులో బుధవారం సాయంత్రం జరిగే ర్యాలీ నీ జయప్రదం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ కోరారు. కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న శ్రీ కృష్ణ రెస్టారెంట్ నందు మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ర్యాలీకి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముమ్వా విజయ్ బాబు ముఖ్య అతిథిలుగా హాజరు కానున్నట్లు తెలిపారు. కల్లూరు మండలం హనుమాతండా నుండి చిన్నకొరుకొండి వరకు సుమారు 800 బైక్ లు, 200 కార్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు.పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, యంగల సురేష్, యాసా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఉత్సాహంగా 'చలోమైదాన్'

- నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29, (మనం ప్రతినిధి) : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరందామ రెడ్డి ఆద్యర్యంలో ' నేషనల్ స్పోరట్స్ డే ' సందర్భంగా ' చలో మైదాన్ ' అంశంగా ఆటలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ప్రకాశం స్టేడియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వర రావు, కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , అడిషినల్ కలెక్టర్ రాంబాబు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారిణి సులోచన, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్యలు హాకీ లెజండ్ ధ్యాన్ చాంద్ ఫోటోకి పూలమాలతో నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ధ్యాన్ చాంద్ జీవన విధానం, ఆధర్శం గురించి మరియు క్రీడలకు ఆయన చేసిన సేవలను గురించి వివరించారు. కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు విధిగా మైదానానికి వెళ్లి వ్యాయామం చేయాలని దానివలన మానసిక ఉల్లాసం వస్తుందని అది క్రీడల ద్వారా మాత్రమే లభిస్తుందని తెలిపారు. అడిషినల్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, చదువే కాకుండా ఆటలు కూడా జీవితంలో ఒక భాగం కావాలని అన్నారు. హార్ట్ ఫుల్ నెస్ టీం వారు కూడా యోగ మెడిటేషన్ యొక్క ఉపయోగాలు గురించి తెలియచేసారు. నేషనల్ స్పోరట్స్ డే సంద ర్భంగా 100,400 మీటర్లు రన్ పోటీలు నిర్వహించి విన్నర్ రన్నర్‌లకు బహుమతి ప్రధానంతో పాటు ఇటీవల నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి సి.యం. కప్ పోటీలు మరియు ఆల్ ఇండియా సివిల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మేమొంటోలతో సత్కరించారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరందామ రెడ్డి, జిల్లాలో గల హార్ట్ ఫుల్ నెస్ టీం, యోగ వారు, అన్ని స్పోరట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, పిడిలు, పిఇటిలు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ఆగస్టు 29. (మనం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసి, క్రీడా సౌకర్యాలను మెరుగుపర్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు జరిగిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. క్రీడారంగంలో మన దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళిన క్రీడాకారులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, ప్రతి క్రీడా ప్రాంగణంలో వివిధ ఆటల కిట్లు 1 సెప్టెంబర్ నుండి అందుబాటులోకి తెస్తుందన్నారు. గత 9 సంవత్సరాల్లో సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రూ. 1.20 కోట్లతో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం, రూ. 27 లక్షలతో వాలీబాల్, అథ్లెటిక్ ట్రాక్ లకు ఫెన్సింగ్, రూ. 70 లక్షలతో జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియం, రూ. 8. 60 లక్షలతో ఆర్చరీ క్రీడా ప్రాంగణం, రూ. 5 లక్షలతో ఓపెన్ జిమ్, రూ. 20 లక్షలతో ఫ్లడ్ లైట్లు, రూ. 12 లక్షలతో మినీ స్విమ్మింగ్ పూల్, రూ. 93 లక్షలతో అధునాతన ప్రపంచ స్థాయి మూడు సింథటిక్ టెన్నిస్ కోర్టులు, రూ. 26 లక్షలతో సింథటిక్ స్కేటింగ్ రింగ్, రూ. 1.50 కోట్లతో పెవిలియన్ గ్రౌండ్ లో వుడెన్ బాస్కెట్ బాల్ కోర్ట్, రూ. 2.50 కోట్లతో వైరా ఇండోర్ స్టేడియం, రూ. 3.40 కోట్లతో కల్లూరు మినీ స్టేడియం, రూ. 2.65 కోట్లతో మధిర మినీ స్టేడియం లు ఏర్పాటుచేసినట్లు మంత్రి అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు రాణించాలని, జిల్లాకు గొప్ప పేరు తేవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, హాకీలో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రెజ్లింగ్, అథ్లెటిక్, ఆర్చరీ, జిమ్నాస్టిక్ లాంటి వ్యక్తిగత క్రీడల్లో రాణిస్తే ఎక్కువ మెడల్స్ వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. విద్యాశాఖ లోని పిఇటి లు శ్రద్ధ పెట్టి గ్రాస్ రూట్ లో పిల్లల ప్రతిభను గుర్తించాలన్నారు. చిన్న వయసులో ప్రతిభ గుర్తిస్తే, వారిని మంచిగా తీర్చిదిద్దవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో 545 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు, అన్ని క్రీడా ప్రాంగణాల్లో కిట్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో మినీ స్టేడియంలు నిర్మించుకున్నట్లు ఆయన అన్నారు. జిల్లా జనాభా 16 లక్షలు ఉన్నట్లు, జమైకా దేశ జనాభా తో సమానమని, జమైకాలో ఉసేన్ బోల్ట్ క్రీడల్లో రాణించి, ఎన్నో పతకాలు సాధించారని, ఖమ్మంలో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులు తయారవ్వాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ, క్రీడలను ప్రోత్సహించే ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు, నియోజకవర్గ స్థాయిలో స్టేడియంల నిర్మాణాలు చేసినట్లు ఆయన తెలిపారు. మధిరలో నిర్మించిన స్టేడియం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో మంత్రి జిల్లాలో క్రీడలకు విశిష్ట సేవలు అందించిన కోచ్‌లు, క్రీడల్లో రాణించిన క్రీడాకారులను సత్కరించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, నగర కార్పొరేటర్లు, అధికారులు, క్రీడా సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న దుకాణాలకు జరిమానా

- వస్త్ర సంచులను ప్రోత్సహించాలి: కమిషనర్ పి సరస్వతి

తొర్రూర్, ఆగస్టు 29 (మనం న్యూస్): ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించారు. వారికి సుమారుగా 1500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజం గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో. హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ బిల్ కలెక్టర్ వెంకన్న. జవాన్ వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జాగిర్యాల్ బుల్స్ యూత్ సభ్యులు

భీంగల్, ఆగస్టు 29. (మనం న్యూస్): భీంగల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన బుల్స్ యూత్ సభ్యులు మంగళవారం ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ముత్యాల సునీల్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని వారు తెలిపారు. చేరినవారిలో యూత్ అధ్యక్షులు ప్రశాంత్, శ్రీకాంత్, రాకేష్, శేకర్, ఆనంద్, లక్ష్మీనారాయణ, మహేష్, ప్రతిఫ్, సంజయ్, అరవింద్, శివ, ప్రణయ్, శ్రీనివాస్, శ్రీధర్, రాజేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, పల్లె శేఖర్, రాజేశ్వర్, సత్యనారాయణ, కొరాడిలింబాద్రి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకై మంత్రి ఎర్రబెల్లికి వినతి

పెద్దవంగర. ఆగస్టు 29, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రమైన ఎక్స్ రోడ్డును నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరుతూ వినతి పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా ఎక్స్ రోడ్డు ప్రజలు మాట్లాడుతూ పెద్దవంగర ఎక్స్ రోడ్డులో నివసించే ప్రజలకు గ్రామపంచాయతీ దూరం దాదాపు రెండున్నర కిలోమీటర్లు కావడంతో వృద్ధులు, వితంతువులు, రేషన్, పెన్షన్ దారులకు చాలా ఇబ్బంది అవుతుందని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ ఏర్పాటు చేసే అంత జనాభా కూడా ఎక్స్ రోడ్డు దగ్గర నివసిస్తున్నారని, మంత్రికి వివరించారు, దానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందించి పెద్దవంగర ఎక్స్ రోడ్డును నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు,కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ అనపురం రవి, వార్డు సభ్యులు ఎడ్ల సతీష్ రెడ్డి, ధర్మరపు యాకయ్య, గ్రామస్తులు బాలాజీ, నారాయణ,రాజు, వేణు, రాజశేఖర్, వెంకట్ రెడ్డి, శ్రీను, చంద్రమౌళి,నివాస్, సోమన్న, నారాయణ, మధుసూదన్ రెడ్డి, గుంశావళి, సంపోర్దీన్, పవన్, రామ్మూర్తి, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, నాగన్న, మల్లేష్, కుమార్, చెన్నయ్య, రమేష్, అనిల్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

గార్ల, ఆగస్టు 29. (మనం న్యూస్): నేడు గార్ల పట్టణంలోని స్థానిక రైతువేధికలో ఉదయం 9గంటలకు జరిగే కళ్యాణలక్ష్మీ షాదిము బారక్ సిఎంఆర్ బిసి బంధు చెక్కుల పంపణీ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ముఖ్యాఅతిధిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులు అందజేయనున్నట్లు మంగళవారం నాడు గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గార్ల మండల ఎంపిపి ప్రజాప్రతినిధులు జడ్పి టిసి ఎంపిటిసిలుకో ఆప్షన్ సభ్యులుపిఎసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ సొసై టీ డైరెక్టర్లు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, లబ్దిదారులు అంద రూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు

- రైతు వ్యతిరేక విధానాలపై పోరాటంకు సిద్ధంకండి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

మహబూబాబాద్, ఆగస్టు 29. (మనం న్యూస్) : ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల గోస బిజెపి భరోసా పేరా బహిరంగ సభ ఏర్పాటు చేయడం రైతులను మోసం చేయడానికి పెట్టిన సభ అని, బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం మహబూబాద్‌లో జరిగిన సమావేశంలో రాములు మాట్లాడుతూ. వ్యవసాయాన్ని కార్పొ రేట్లకు అప్పగించడం కోసం చేయాల్సిన ప్రయత్నాలు అన్ని చేసిందని, ఢిల్లీలో రైతుల పోరాట ఫలితంగా తాత్కాలికంగా ప్రభుత్వం వెనుక తగ్గిందని తెలిపారు. తిరిగి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని కోరారు. ఢిల్లీ రైతుల పోరాట సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కేంద్ర మంత్రి తన కారుతో రైతులను చంపించిన మంత్రిపై కనీస చర్యలు కూడా తీసుకోలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయలేని బిజెపి రైతుల గురించి మాట్లాడమంటే తలారి ఉరి గురించి సుద్దులు చెప్పినట్టు ఉంటుందని తెలిపారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం మనలేదని ఆయన అన్నారు. బిజెపి అమలు చేస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో రైతులు, కూలీలు, కార్మికులు కలిసికట్టుగా తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునగంటి రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్లు పాల్గొన్నారు.

షరతులు లేకుండా గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేయాలి

- సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం విడనాడాలి
- సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాప్రదర్శన, ధర్నా

భద్రాచలం, ఆగస్టు 29, (మనం న్యూస్) : 1970కి పూర్వం డాక్యుమెంట్స్ ఉంటేనే గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేస్తామని అనడం సరైంది కాదని, షరతులు లేకుండా ఖాళీ స్థలాలు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి మంజూరు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో గృహలక్ష్మి కోసం 949 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 50 మందిని మాత్రమే గృహలక్ష్మికి ఎంపిక చేయటం సమంజసం కాదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నత్త నడక నడుస్తున్నాయని నేటికీ నిర్మాణాలు పూర్తి కాలేదని విమర్శించారు. గోదావరి ముంపు కాలనీ ప్రజలకు మెరక ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ తుంగలో తొక్కారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం కారణంగా దళిత బంధు, బీసీ బందు అమలులో అక్రమాలు జరిగాయని విమర్శించారు. బీసీ బందు కోసం 850 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 50 మందికి మాత్రమే ఎంపిక చేసి ఇవ్వటం అన్యాయమని అన్నారు. నిజమైన అర్హులకు అందకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బిసి బంధు, దళిత బంధు పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయం నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రజా ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్యకి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు,వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి. సీతాలక్ష్మి, యు. జ్యోతి, జి. లక్ష్మీకాంత్, జీవ నజ్యోతి, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

పెద్దవంగర, ఆగస్టు 29, (మనం న్యూస్): పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదురు సైదులు తండ్రి ఈదురు వెంకటాద్రి(70) అనారోగ్యం కారణంగా సోమవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి మంగళవారం రోజున వెంకటాద్రి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 29, (మనం న్యూస్): ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం, భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేటలోని స్థానిక మైనారిటీ బీసీ గురుకులం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు మానసిక ఆనందాన్ని కలిగిస్తుందనీ అలాగే ఆరోగ్యపరంగా మంచి ఫలితాన్ని కూడా ఇస్తాయని అన్నారు. క్రీడలలో పాల్గొని మంచి స్థాయికి చేరి దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దూపాకుంట్ల దుర్గారావు ,వాసవి క్లబ్ అధ్యక్షులు శీమకుర్తి. సుబ్బారావు, గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ చలపతిరావు ,కంచర్ల రామారావు ,పుల్లారావు బ్రహ్మారావు, మోహన్ రావు, మైనారిటీ బీసీ బాయ్స్ పాటశాల ప్రధానిపాధ్యాయులు మంజులా పాటశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలోనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్

- డోర్నకల్‌లో రెడ్యానాయక్ గెలుపు ఖాయం
- పి ఏ సి యస్ చైర్మెన్ సంపేట రాము

దంతాలపల్లి, ఆగస్టు 29(మనం న్యూస్) : దేశంలో ఏక్కడ లేని, ఇవ్వని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇస్తున్నారని పిఏసి యస్ చైర్మెన్ సంపేట రాము అన్నారు మంగళవారం మనం న్యూస్ తో మాట్లాడు తూ డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానాయక్ గెలుపు కాయం అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పతకాలు అందిస్తుందని అన్నారు, దళితులకు దళిత బంధు, గృహాలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు,డబులు బెడ్రూం లు,వికలాంగులకుశి వేల నుండి 4 వేలకు పెన్షన్లు పెంచడం, అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి, కాళేశ్వరం, ఇరవై నాలుగు గంటల విద్యుత్‌ను రైతులకు అందిస్తూ, రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ లాంటి పథకాలు ప్రజలకు అందస్తూ దేశ చరిత్రలోనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని సగౌరవంగా తెలంగాణా ప్రజలు చెప్పుకోవాలని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టి రైతన్నల సాధక బాధకాలు తెలిసి రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని అన్నారు,మరల ఈ ఎన్నికల్లో మళ్లి వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఇన్ని మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నాందుకు ప్రజలు బి ఆర్ యస్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు

రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోండి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 29 (మనం ప్రతినిధి): సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు,చెక్ బౌన్స్, మనోవర్తి, మోటరు వాహన ప్రమాద కేసులు, ఇ- పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు బ్యాంకు ప్రిలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం మరియు ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

ధ్యాన్ చంద్ జయంతి దినోత్సవ వేడుకలు

శంకరపట్నం, ఆగస్టు 29, (మనం న్యూస్): శంకర పట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుక సందర్భంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో నైపుణ్యాలను కనబరిచి దేశ కీర్తి పతాకాలను ఎగురవేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్, శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం గ్రామపంచాయతీ పాలకవర్గ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి. నినాదంతో 26 జిల్లాల్లో పర్యటించి ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్ర సమితి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ నాయకత్వంలో రానున్న బస్సు యాత్ర. సందర్భంగా సెప్టెంబర్ 1వ తేదీన పట్టణంలోని టౌన్ హాలు నందు సాగు త్రాగు నీటి ప్రాజెక్టుల సాధన కై రాష్ట్ర సదస్సు జరుగుతుందని జిల్లాలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐజిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు. ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనంజయుడు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి. సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు. ఏఐటీయూసీ కార్యదర్శి .డి శ్రీనివాసులు. చేతివత్తుదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య. మదిలేటి .ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కే రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికార పాలనలో ఉన్న రాష్ట్రాలలో ఓట్ల కోసం

తమ సీట్ల కోసం అన్యోన్యంగా ప్రజల మధ్య మత కలహాలు సృష్టిస్తూ ఎవరైనా ఎదిరిస్తే వారిపై ఈడీ దాడులు. బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చివేస్తూ విచారణ లేకుండా జైలులను ప్రజలను నిర్బంధిస్తూ మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నాయని మణిపూర్ రాష్ట్రంలో ఇప్పటికీ ఇంకా మహిళలను చిన్న పిల్లలని చూడకుండా రాక్షసుల బిజెపి నాయకులు దాడులు చేయడం మనీదులు చర్చిలు పడగొట్టడం చేస్తున్న బిజెపి ముఖ్యమంత్రి చేస్తున్న ఆ రాష్ట్ర పరిణామాలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యంలా చూస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు గత కొన్ని నెలల నుండి జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా కేంద్ర కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెప్పించుకోకుండా దాసోహం అంటూ రాష్ట్రానికి రాబట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెంది వచ్చిన నిధులను సక్రమమైన పద్ధతిలో కేటాయించకుండా దారి మళ్లించడం దారుణమని రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిధులు లేకపోగా వాటికి నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రాజెక్టులు పూర్తిగా పనులు జరగకపోవడం వల్ల వాటిపై దృష్టి పెట్టి పట్టించుకోని దుర్మార్గపు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు.దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పైన పాలకుల పాలనపై సిపిఐ రాష్ట్ర సమితి ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్రగా బయలుదేరి 26 జిల్లాల పర్యటించి ప్రజలను ఐక్యం చేసి రాబోయే ఎన్నికలలో రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి. పిలుపునిస్తూ బస్సు యాత్రలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 1వ తేదీ సాగు త్రాగు నీటి ప్రాజెక్టుల సాధనకై రాష్ట్ర సదస్సు పట్టణంలో టౌన్ హాల్లో జరుగుతుందని ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కా :ముప్పాళ. నాగేశ్వర రావు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేష్ ,పి రామచంద్రయ్య. డి. జగదీష్.. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసి రెడ్డి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరోసభ్యులు ఎన్ఎండి ఫరూక్ ,రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశర థ రామి రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు పాల్గొంటున్నారని జిల్లాలోని ప్రజలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ మారెమ్మ దేవత 30వ వార్షికోత్సవం

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవత 30 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని న్యూ గాంధీనగర్‌లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవి దేవాలయంలో వేలాది భక్తాదుల మధ్య 30 వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు బొగ్గుల ఈరన్న,టీ. వీరేష్,ఆవుల సురేష్, ఎస్. కుమారస్వామి,ఎస్.నాగరాజు, గుంతకల్లు మారెప్ప, హెచ్. గోపాల్, ఆర్.ఈరన్న,టీ.గోపి,కే. సన్నీ,ఎన్కే.సోమశేఖర్ లు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం రైల్వే స్టేషన్ నుండి భక్తులు చలవబిందెలతో, కన్యకలు కలశాలతో మారెమ్మ దేవత చిత్రపటాన్ని వాహనంపై ప్రదర్శనతో దేవాలయం వద్దకు కోలాహలంగా తీసుకువచ్చారు. అమ్మవారికి జలాభిషేకం చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా గణపతి పూజ,పుణ్యాహవచనము, పంచామతాభిషేకము, లలిత సహస్రనామము పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. సాయంత్రం గం,,6లకు పల్లకి మెత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.వేద పండితుల మేధస్సుతో ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆజ్ఞాపించడం జరుగుతుందని తెలిపారు.భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం , తెలుగు భాషా దినోత్సవం

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం మంగళవారం స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా ధ్యాన్ చంద్, గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పదవ తరగతి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు పద్మజా భాయ్, హేమంత్ ,సోమేశ్వరరావు లకు 5000, 3000, 2000 రూపాయల నగదు బహుమతులు పాఠశాల పూర్వ విద్యార్థుల తరపున అందజేశారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని అందువలననే జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి క్రీడలను ప్రోత్సహించడం జరుగుతున్నదని తెలిపారు. తెలుగు భాషను గ్రాంథిక భాష నుండి వాడుక భాషలో తీసుకురావడానికి గిడుగు రామమూర్తి పంతులు విశేష కషి చేశారని అన్నారు. తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ కేఎన్ఎమ్ పురపాలక పాఠశాలలో మంచి విద్య అందించడం ద్వారా చక్కటి ఫలితాలు సాధిస్తున్నామని వచ్చే సంవత్సరం ఈ పాఠశాల శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పివి సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు ,ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్ ,పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు చిత్తలూరి రాంప్రసాద్, పాఠశాల అధ్యాపక బందం శివకుమార్, రామసుబ్బారెడ్డి, భారతి, సీతారాం రెడ్డి, తిరుపాలు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. వైష్ణవి మరియు ఇతర విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ధ్యాన్ చంద్, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: గిడుగు వెంకటరామమూర్తి గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక బాషలోనికి తెచ్చిన మహా మేధావని ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆర్ఆర్ లేబర్ కాలనీ ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలుగు ఉపాధ్యాయులు రమేష్ నాయుడు, వీరచంద్ర యాదవ్,శ్రీరాములు అధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి గిడుగు రామమూర్తి,ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తెలుగు భాషకు మరియు భారతదేశం కోసం చేసిన సేవలను కొనియాడారు.గిడుగు వెంకట రామమూర్తి జరిపిన తెలుగు భాష ఉద్యమం వల్ల చదువు అందరికి అందుబాటులోకి వచ్చిందన్నారు.అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగని అన్నారు.మహనీయుని పుట్టిన రోజు తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకోవడం మన అదష్టంగా భావించామన్నారు. ఉపాధ్యాయులకు శాలువ గప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. . ధ్యాన్ చంద్ క్రీడా సేవలు మరువలేనివి.ప్రపంచ ప్రఖ్యాతిగాంచి హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ క్రీడా రంగానికి అందించిన సేవలు భారత దేశ ప్రజలు ఎవ్వరు మరువలేనివని వ్యాయమ ఉపాధ్యాయుడు రామకష్ణ అన్నారు. ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడోస్తవాలలో వరుసగా మూడు సార్లు

స్వర్ణపథకాలు సాధించి భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటారన్నారు. నేటి విద్యార్థులు ధ్యాన్‌చంద్ ను స్ఫూర్తిగా తీసుకోని క్రీడలలో చురుకుగా పాల్గొని విద్యార్థులు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. క్రీడలలో ముందంజలో ఉన్నవారు దేహ ధారుఢ్యంతో పాటూ చదువులలో కూడా ముందంజలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుగురురాజా, అబీదాబేగం, ఇందిరాప్రియాంక, రాజ్యలక్ష్మి, పద్మావ

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి

కర్నూలు ఆగస్టు 29, మనం న్యూస్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ మహాసభలను నెల్లూరులో 12,13,14 తేదీలలో నిర్వహిస్తున్నారని,వాటిని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర నిర్మాణ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ. శ్రీరాములు గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సోమన్న, ఎస్. షాభిర్ బాషాలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందని,అందులో భాగంగానే దేశంలో నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం, పాఠశాలల హేతిబద్ధీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించామని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలని,జీఓ వలన పీజీ చదివే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ఫీజులను ప్రభుత్వం ఇవ్వదని, కేవలం యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజులను ప్రభుత్వం చెల్లిస్తుందని ఇది విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేసి రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని దాని వలన పేద విద్యార్థులు వైద్య విధ్యనభ్యసించే వారు తీవ్రంగా నష్టపోతారని,100%ఉచితంగా వైద్య విద్యలో సీట్లను ఇవ్వాలని, కావున వెంటనే 107,108 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. వీటన్నింటినీ చర్చించేందుకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారని,ప్రొఫెసర్లు,మేధావులు, విద్యావేత్తలు హాజరవుతాన్నారని,కావున ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మునిస్వామి, ఉపాధ్యక్షుడు శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చంటి, మునిస్వామి, విజయ్ యాదవ్, అశోక్, రవి,రాజశేఖర్, కళ్యాణ్ రాముడు, రంగస్వామి, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

మోదీ, జగన్‌లకు పతనం తప్పదు:సీపీఐ

జూపాడుబంగ్లా ఆగస్టు 29 (మనం న్యూస్): దేశంలో రాష్ట్రంలో అభివద్ధి శూన్యమని అరాచక పాలన సాగిస్తున్న మోడీ జగన్లకు రాబోయే రోజుల్లో పతనం తప్పదని సిపిఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు ఎం.రమేష్ బాబు, ప్రభాకర్, అన్నారు.మంగళవారం సిపిఐ జీపు జాత జూపాడు బంగ్లాకు చేరుకుంది. ఈ జీప్ జాతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని వారి శ్రమను ధారథత్వం చేస్తుందని వారు విమర్శించారు. దేశ వ్యాప్తంగా మతోన్మాదాన్ని వశీకలుపుతో దళితులు మైనార్టీలు మహిళలపై కక్షసాధింపు దోరని అవలంబిస్తుందన్నారు.ప్రజాస్వామ్యాన్ని కునీ చేస్తూ రాజ్యాంగ హక్కులను, చట్టాలను అనేక పోరాటాల పలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను అదేవిధంగా ప్రభుత్వం రంగ పరిశ్రమలను సర్వనాశనం చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు..ఈ ప్రభుత్వంలో మహిళలకు భద్రత లేదని మణిపూర్లో నగ్నంగా మహిళల ఊరేగిస్తూ వచ్చే చేయడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.. రాష్ట్రంలో మోడీ జగన్మోహన్ రెడ్డి తందానా అంటూ అభివద్ధిని మరిచి బటన్ నొక్కుడు పేరుతో లక్షల కోట్లు అప్పులు చేస్తూ పేద ప్రజలపై భారం మోపుతున్నాడని వారు విమర్శించారు.రాయలసీమ ప్రాంత అభివద్ధి ని మరిచి అమరావతి జపం చేస్తూ రాజధాని పేరుతో సమయం వధా చేసాడన్నారు. రాయలసీమ రైతంగానికి సాగు త్రాగు నీరు అందించేందుకు ఈ ఒక్క లిఫ్ట్ పథకం కూడా ప్రారంభించలేదన్నారు. ఒక కాలువ కూడా త్రవ్విన పరిస్థితి లేదన్నారు. ఈ ఇద్దరినీ ఓడించాలని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1వ తేదిన నంద్యాల లో జరిగే రాష్ట్ర రైతు సదస్సు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీఐ మండల కార్యదర్శి వాహిదూదిన్,సురేష్ పాములపాడు మండల కార్యదర్శి ప్రసాద్, ప్రతాప్,. నాయకులు నరసింహ, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశపెట్టిన జీవోలను రద్దు చేయాలి

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద వైద్య విద్యార్థులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 107,108 లను తక్షణమే రద్దు చేయాలని ఆర్పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ముఖద్వారం ముందు ప్రధాన రహదారిపై ఆర్పిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం అన్నగారిన వర్గాలకు 50 శాతం రాయితీ ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే విధంగా జీవోలను తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. 25% అట్టడుగు వర్గాల రిజర్వేషన్లు కల్పిస్తూ మిగతా వైద్య సీట్లను బి,సి కేటగిరి అనే విధానాన్ని తెచ్చే ప్రభుత్వమే వైద్య సీట్లను అమ్మాలి అన్న దిక్కుమాలిన చర్యను ఖండిస్తామన్నారు. అగ్రవర్ణ విద్యార్థులకు 10 శాతం రిజర్వేషన్లు

కల్పించే విధంగా తీసుకువచ్చిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు.ఆర్పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నినాదిస్తున్న నినాదాలను పరిష్కరించలేని పక్షంలో ఆందోళన బాట పెట్టాల్సిన అవసరం దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రామకష్ణ, రామానాయుడు, అనిల్,రవి,పవన్,జాను,అశోక్, రామలింగ ఉన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

ఆదోని ఆగస్టు 29, మనం న్యూస్: పట్టణంలో నెలకొల్పిన శ్రీ చైతన్య-2 పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఏజిఎం సురేఖ, ఆర్ఐ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి పిడుగు వెంకట రామమూర్తి వివిధ కవులు దుర్యోధనుడు వంటి వేషధారణలో విద్యార్థులను వేషాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ప్రిన్సిపల్ హరికష్ణ మాట్లాడుతూ తెలుగు అన్నది మాతభాష అని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు పద్యాల పోటీలు వ్యాస రచన పోటీలు చిత్రలేఖన పోటీలో నిర్వహించే విజేతలకు ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ బ్రహ్మద్ వలి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకుల స్వార్థంతో ప్రజాస్వామ్యం ఖూనీ

ఆదోని, ఆగస్టు 29, మనం న్యూస్ : దేశ, రాష్ట్ర రాజకీయాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అన్నారు. మంగళవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో సిపిఐ బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ప్రజల్లో విద్యార్థులు,కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకే రాష్ట్ర సిపిఐ పార్టీ బస్సు జత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, సెప్టెంబర్ 2న ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప, విరపాపురం గ్రామ శాఖ కార్యదర్శి మంజునాథ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవ చెస్ పోటీలు ప్రారంభం

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 29. మనం న్యూస్: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో రామకష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి రవి కష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకష్ణ విద్యా సంస్థల అధినేత మరియు జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకష్ణారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ నాయకులు శ్రీనాథ్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ జి రామకష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ సహకారం నిరంతరం అందజేస్తామని తెలిపారు.డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన వారు వచ్చే నెలలో నంద్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టులో ఉంటారని తెలిపారు.ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీనాథ్ మాట్లాడుతూ చదరంగం మేధోసంపత్తికి సంబంధించిన క్రీడ అని అన్నారు. చదరంగం భారత దేశంలోనే కొట్టడం భారతీయుల మేధాసంపత్తికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు కోచ్ లు పాల్గొన్నారు.నంద్యాల జిల్లా నలుమూలల ఇంటి దాదాపు 200 మంది పైగా చదరంగం క్రీడాకారులు వివిధ వయసు కేటగిరీలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని గంగమ్మకు పూజలు

రుద్రవరం, ఆగస్టు 29, మనం న్యూస్: సాగు చేసిన పంటలు బాగా పండాలని,సకాలంలో వర్షాలు కురవాలని గంగమ్మకు పూజలు నిర్వహించారు. మంగళవారం రుద్రవరం సమీపంలోని తెలుగంగ ప్రధాన కాలువ కట్టపై కొలువైన గంగమ్మకు రుద్రవరం గ్రామానికి చెందిన రైతులు కులాలకు మతాలకు అతీతంగా గంగమ్మకు బోనాలు అర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రైతులందరూ వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇలా గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్నామని రైతులు తెలిపారు. ప్రస్తుతం సాగుచేసిన పంటలు వర్షాలు కురవక ఎండిపోతున్నాయని ఇలా పూజలు చేయడం వల్ల వర్షాలు సకాలంలో కురుస్తాయని రైతులు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

జర్మనీ క్రీడాకారిణికి వింత అనుభవం..

చీటర్.. చీటర్ అంటూ అరిచిన ప్రేక్షకులు

యూఎస్ ఓపెన్లో జర్మనీ క్రీడాకారిణి లారా సెగ్మండ్‌కు వింత అనుభవం ఎదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆమె అమెరికా యువ సంచలనం కొకో గాఫ్‌తో తలపడింది. అయితే.. మ్యాచ్ సమయంలో ప్రేక్షకులు అమెను చీటర్.. చీటర్ అంటూ ఎగతాళి చేశారు. అందుకు కారణం ఏంటంటే..? మ్యాచ్ జరిగేటప్పుడు లారా ఎక్కువ సమయ తీసుకుంది. దాంతో, గాఫ్ తన సర్వ్ కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. టైమ్ వేస్ట్ చేస్తున్న లారాపై గాఫ్ చైర్ అంపైర్‌కు ఫిర్యాదు కూడా చేసింది. అయినా కూడా లారా తీరు మార్చుకోలేదు సరికదా అంపైర్తో గొడవకు దిగింది.ఇదంతా గమనించిన ఫ్యాన్స్ లారాను చీటర్.. చీటర్ అని ఆటపట్టించారు. వాళ్లు అలా అరవడంతో చిర్రెత్తుకొచ్చిన ఆమె మీకు ఏమైంది? అని ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఈరోజు ప్రేక్షకులు నాతో వ్యవహరించిన తీరుతో చాలా అసంతృప్తికి లోనయ్యాను. వాళ్లు నాతో అసభ్యంగా ప్రవర్తించారు. ఒక చీటర్గా ముద్ర వేశారు. మ్యాచ్ గెలవడం కోసం నేను కావాలనే టైమ్ వేస్ట్ చేశానని వాళ్లు అనుకున్నారు. అయితే.. నేను ఒక ఫైటర్ను. ప్రేక్షకులకు వ్యతిరేకంగా ఏం చేయలేదు. ప్రశాంతంగా ఉన్నా.అయినా కూడా వాళ్లకు నేనంటే గౌరవం లేదు' అని మ్యాచ్ అనంతరం లారా వాపోయింది. అంతేకాదు తాను మ్యాచ్ ఓడిపోవడానికి ఓరకంగా ఆడియెన్సే కారణంగా అని కూడా చెప్పింది. 'నేను నిదానంగా ఆడాను అన్నది నిజమే. అందుకని నాకు చైర్ అంపైర్ టైమ్ లిమ్పి పలుసార్లు చెప్పింది. అయితే.. ఆడియెన్స్ తీరు నన్ను ఎంతో బాధించింది' అని లారా తెలిపింది. ఈ మ్యాచ్లో లారా తొలి రౌండ్ గెలిచింది. సొంత అభిమానులు మద్దతుతో పుంజుకున్న గాఫ్ 3-6, 6-2, 6-4తో విజయం సాధించింది.

ప్రణయ్ 'సిక్సర్'..

కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన భారత షట్లర్

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ర్యాంకింగ్స్లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ సత్తాచాటాడు. అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న అతను తాజా ర్యాంకింగ్స్లో ఆరో స్థానం దక్కించుకున్నాడు. ప్రణయ్ కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడింటన్ చాంపియన్షిప్లో కాంస్య నెగ్గిన ప్రణయ్ తన ర్యాంక్ మెరుగుపరుచుకున్నాడు. నిరుడు డిసెంబర్ నుంచి టాప్-10 కొనసాగుతున్న ప్రణయ్ తాజాగా సిక్సర్ కొట్టాడు. తాజా ర్యాంకింగ్స్లో భారత్ నుంచి ప్రణయ్ ఒక్కడే టాప్-10లో నిలిచాడు. లక్ష్యసేన్ 12, కిడాంబి శ్రీకాంత్ 20వ ర్యాంక్లో కొనసాగుతున్నారు. వరల్డ్ చాంపియన్షిప్ క్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ ఒలింపిక్ చాంపియన్ విక్టర్ అక్సెల్సన్ను మట్టికరిపించాడు.

నేటి నుంచే ఆసియా కప్

- మినీ వరల్డ్ కప్ కోసం ఉత్కంఠ
- తొలి రెండు మ్యాచ్‌లకు రాహుల్ దూరం

న్యూఢిల్లీ,ఆగస్టు 29 : ఉపఖండ దేశాలు మినీ వరల్డ్ కప్‌గా భావించే ఆసియా కప్ పోటీలకు రేపటితో తెరలేవనుంది. శ్రీలంక, పాకిస్థాన్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నఈ టోర్నీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆసియా కప్‌లో సెప్టెంబర్ 2న జరిగే భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇకపోతే ఆసియా కప్ ప్రారంభానికి ముందే టీమిండియాకు పెద్ద షాక్ తగిలింది. టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌లకు స్టార్ ఆటగాడు దూరం కానున్నాడు. ఈ మేరకు బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేసింది. ఈనెల 30 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుండగా.. టీమిండియా తన తొలి రెండు మ్యాచ్‌లను పాకిస్థాన్, నేపాల్ జట్లతో ఆడనుంది. అయితే చాలా కాలం తర్వాత ఆసియా కప్‌కు ఎంపికైన స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం లేదని కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లు బీసీసీఐ ప్రకటించింది. దీంతో పాకిస్థాన్, నేపాల్‌తో ఆడే మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ దూరం కానున్నాడు. అతడి స్థానంలో టీమిండియా ఎవరికి చోటు ఇస్తుందో అన్న అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫైనల్ ఎలెవన్ ఎలా ఉంటుందో అని పలువురు ఉత్కంఠగా గమనిస్తున్నారు. రోహిత్, గిల్ ఓపెనర్లుగా బరిలోకి దిగితే కేఎల్ రాహుల్ మిడిలార్డర్‌లో దిగుతాడని అందరూ అంచనా వేశారు. వికెట్ కీపర్‌గా కూడా అతడే సేవలు అందిస్తాడని ఊహించారు. కానీ అనూహ్యంగా తొలి రెండు మ్యాచ్‌లకు కేఎల్ రాహుల్ అందుబాటులో ఉండటం లేదని బీసీసీఐ ప్రకటించడంతో ఇప్పుడు అతడి స్థానంలో సంజు శాంసన్‌కు అవకాశం ఇస్తారా లేదా ఇషాన్ కిషన్‌ను తీసుకుంటారా అన్నది సస్పెన్స్‌గా మారింది. వంద శాతం ఫిట్‌గా లేకపోవడంతో కేఎల్ రాహుల్‌కు మరో వారం విశ్రాంతి ఇవ్వాలని కోచ్ ద్రవిడ్ సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే ప్రపంచకప్ ముంగిట జట్టు ఎలాంటి రిస్క్ చేయడానికి సిద్ధంగా లేదని ద్రవిడ్ చెప్పినట్లు సమాచారం. తాజా పరిణామంతో కేఎల్ రాహుల్ వారం తర్వాతే టీమిండియాతో కలవనున్నాడు. సెప్టెంబర్ 3న వన్డే ప్రపంచ కప్‌కు సెలక్టర్లు జట్టును ప్రకటించాల్సి ఉన్నందున కేఎల్ రాహుల్‌కు చోటు దక్కుతుందో లేదో వేచి చూడాలి. ఇక విరాట్ కోహ్లీ సెంచరీ కొడతాడా? జస్ప్రీత్ బుమ్రా దుమ్మురేపుతాడా? వంటి చర్చలు జరుగుతున్నాయి. మెగా టోర్నీలు అంటే చాలు పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం రెచ్చిపోయి ఆడతాడు. కానీ, అతడికి ఆసియా కప్‌లో మెరుగైన రికార్డు లేదు. నిరుడు టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో అతను నిరాశపరిచారు.. ఆరు ఇన్నింగ్స్‌ల్లో68 రన్స్ చేశాడంతే. దాంతో, ప్రపంచ కప్ ముందు ఈ టోర్నీలో సత్తా చాటాలని బాబర్ భావిస్తున్నాడు. భారత ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపైనే అందరు దృష్టి పెట్టనున్నారు. దాదాపు 11 నెలల విరామం తర్వాత ఈ యార్కర్ కింగ్ రీ ఎంట్రీ ఇవ్వడమే అందుకు కారణం. ఐర్లాండ్ సిరీస్‌తో పునరాగమనం చేసిన బుమ్రా ఆకట్టుకున్నాడు. వరుసగా రెండు మ్యాచుల్లో రెండేసి వికెట్లతో సత్తా చాటాడు. కొత్త బంతితో బ్యాటర్ల భరతం పట్టే ఈ స్టార్ పేసర్ రాకతో భారత జట్టు బలం పెరిగింది. అయితే.. ఈ టోర్నీలో బుమ్రా ఎలా రాణిస్తాడు? అనేది ఆసక్తికరంగా మారింది. వరల్డ్ కప్‌కు ముందు తన సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఈ టోర్నీ బుమ్రాకు ఎంతో ఉపయోగపడనుంది.

నేడు భగవంత్ కేసరి గణేష్ అంథెమ్

శ్రీలీల, బాలకృష్ణ డ్యాన్సింగ్ లుక్ వైరల్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్లో నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి . అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. కాజల్ అగర్వాల్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తుండగా.. పెండ్లి సంద్ద ఫేం శ్రీలీల, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

గీసారి మోత మోగిపోయే అప్డేట్తో ఒస్తున్నం.. అని మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారని తెలిసిందే. ఫస్ట్ సింగిల్ గణేష్ అంథెమ్ ప్రోమోను నేడు సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ.. శ్రీలీల, బాలయ్య డ్యాన్స్ లుక్కు విడుదల చేశారు. సిల్వర్ స్క్రీన్‌పై ఈ ఇద్దరి డ్యాన్స్ ఏ రేంజ్లో ఉండబోతుందోనని క్యూరియాసిటీతో ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. థమన్ కంపోజిషన్లో వస్తున్న ఈ పాటపై మ్యూజిక్ లవర్స్లో అంచనాలు భారీగానే ఉన్నాయి.

బాలకృష్ణ ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్లో తెలంగాణ యాసలో డైలాగ్స్ చెబుతూ అదరగొట్టేస్తూ. బాక్సాఫీస్ శద్ద రికార్డుల మోత మోగించడం ఖాయమని చెప్పకనే చెబుతున్నాడు. భగవంత్ కేసరి మూవీ చిత్రాన్ని ఓవర్సీస్లో పాపులర్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ హౌజ్ సరిగమ సినిమాస్ విడుదల చేయనుంది. అక్టోబర్ 18న యూఎస్ఏలో గ్రాండ్గా ప్రీమియర్స్ ఉండబోతున్నాయి. అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది.ఇప్పటిదాకా రాయలసీమ యాసలో బాక్సాఫీస్ను షేక్ చేసిన బాలకృష్ణ ఈ సారి భగవంత్ కేసరిగా తెలంగాణ యాసలో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించబోతున్నాడని గ్లింప్స్లో అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యాన్నర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. అఖండ, వీరసింహారెడ్డి చిత్రాలకు గూస్ బంప్స్ తెప్పించే బీజీఎం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన ఎస్ థమన్ మరోసారి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఎన్ఐఏ నోటీసులు..!

ఆ కేసులో విచారణకు..!

ప్రముఖ తమిళ నటి వరలక్ష్మి శరత్‌కుమార్‌కు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కేరళ విభాగం అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ఇటీవల కేరళలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం ఆమెకు సమన్లు పంపినట్లు తెలుస్తున్నది. ఈ కేసులో వరలక్ష్మి మాజీ ఏపీ ఆదిలింగం కీలక నిందితుడిగా ఉండగా.. అతనికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు విచారణకు రావాలని పిలిచినట్లు సమాచారం. ఎన్ఐఏ అధికారులు ఆగస్టు 18న కేరళలోని విళంజియం సమీపంలో ఓ ఫిషింగ్ బోట్ నుంచి రూ.2,100కోట్ల విలువైన 300 కిలోల హెరాయిన్తో పాటు తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత వరలక్ష్మి మాజీ అసిస్టెంట్ సహా పలువురి ఏజెన్సీ వివిధ కేసుల కింద కేసులను నమోదు చేసింది. ఈ కేసులో ఆదిలింగంను ఎన్ఐఏ అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తుండగా.. డ్రగ్స్ సరఫరాతో వచ్చిన డబ్బులను అతడు సినిమాల్లో పెట్టుబడి పెట్టినట్లుగా జాతీయ దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ కేసులో వరలక్ష్మికి ఏమైనా సంబంధం ఉందా? గతంలో ఈమెకు ఆదిలింగం డ్రగ్స్ సరఫరా చేశాడా? అనే వివరాలను కూడా ఎన్ఐఏ రాబట్టే అవకాశం ఉందని సమాచారం. వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడంతో తమిళ చిత్ర పరిశ్రమలో కలకలం సృష్టించింది. అయితే, నోటీసులపై నటి వరలక్ష్మి ఇంకా స్పందించలేదు.



ధనుష్ భారీ ప్రాజెక్ట్‌లో కింగ్ నాగ్.!

కోలీవుడ్ గ్లోబల్ స్టార్ ధనుష్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న చిత్రాల్లో మన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరితో చేసిన చిత్రం సార్ తో భారీ హిట్ అందుకోగా ఈ చిత్రం తర్వాత ధనుష్ హీరోగా మరో తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ములతో వర్క్ చేయాల్సి ఉంది. మరి ఈ చిత్రం ముందే అనౌన్స్ అయినప్పటికీ కాస్త నెమ్మదించింది. ఇక ఈ చిత్రంపై లేటెస్ట్ గా స్టార్ హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా సాలిడ్ అప్డేట్ ని మేకర్స్ అందించారు. మా పాన్ ఇండియా చిత్రంలో తమకి ఒక పవర్ హౌస్ లాంటి నటుడు కావాలి మరి దానిని మన కింగ్ కంటే బెటర్ గా ఎవరూ చేయలేరు అంటూ ఈ క్రేజీ అప్డేట్ ని ఇప్పుడు మేకర్స్ అందించారు. దీనితో ఓ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ రాబోతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని అయితే శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి వారు అలాగే అమిగోస్ క్రియేషన్స్ వారు కలయికలో నిర్మాణం వహిస్తున్నారు.

నితిన్ నెక్స్ట్ రిలీజ్ ప్లాన్ కూడా సిద్ధం

మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా యంగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు వక్కంతం వంశీ తెరకెక్కిస్తున్న చిత్రం ఎక్స్ట్రాడినరీ మ్యాన్ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రంపై మంచి బజ్ నెలకొనగా ఈ చిత్రం అనంతరం అయితే దర్శకుడు వేణు శ్రీరామ్ కాంబినేషన్‌లో తెరకెక్కించనున్న చిత్రం లేటెస్ట్‌గా అనౌన్స్ అయ్యిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రంని పవన్ టైటిల్ తమ్ముడుగా అనౌన్స్ చేయడంతోనే మంచి హాట్ టాపిక్‌గా నిలవగా ఈ చిత్రం షూటింగ్ సహా రిలీజ్‌పై ఇప్పుడు లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.